www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 1 సెప్టెంబర్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

గోదావరి ఉధృతితో విద్యాసంస్థలకు సెలవు

ప్రజాశక్తి - పి.గన్నవరం

వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం వరద ప్రభావిత ప్రాంత పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు సెలవు ప్రకటించినట్లు మండల విద్యాశాఖాధికారిణి కె.హెలీనా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గంటి పెదపూడిలంక, ఉడిమూడి లంక, బూరుగులంక, పాఠశాలకు సెలవు ప్రకటించ డమైనదని అన్నారు. ఆర్‌డిఒ, డిఇఒఆదేశాల మేరకు పి.గన్నవరం మండల లంక గ్రామాల విద్యార్థులతో పాటు పశ్చిమగోదావరి జిల్లా లంక గ్రామాల నుంచి 227 మంది విద్యార్థులకు పి.గన్నవరంలో వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలకు హాజరవుతున్న వారికి కూడా సెలవు ప్రకటించడమైనదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, లంక గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులను పాఠశాలలకు పంపవద్దనిపై అధికారుల ఆదేశాల మేరకు తెలియ పరుస్తున్నామని ఎంఇఒ పేర్కొన్నారు.

కొనసాగుతున్న వరద ఉధృతి

- భద్రాచలంలో 2వ ప్రమాద హెచ్చరిక
- 11.35 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- జలదిగ్బంధనంలో లంక గ్రామాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి నది వరద ఉధృతి కొనసాగుతోంది. మూడు రోజులుగా కొనసాగుతున్న వరదతో గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. భద్రాచలం వద్ద ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు 48 అడుగుల నీటిమట్టం నమోదైంది. అక్కడ 24 గంటల క్రితం శుక్రవారం 43 అడుగులు నమోదైన విషయం విదితమే. నీటిమట్టం 48 అడుగులకు నమోదవటంతో భద్రాచలంలో ఇరిగేషన్ అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రజలను అప్రమత్తం చేశారు. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమలోని పరీవాహక ప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. భద్రాచలం నుంచి వస్తున్న ప్రవాహాన్ని అంచనా వేసుకుని అధికారులు అప్రమత్తం అయ్యారు. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఆదివారం సాయంత్రం 4 గంటలకు 12.80 అడుగుల నీటిమట్టం నమోదయ్యింది. 24 గంటల క్రితం ఇక్కడ 11 అడుగుల నీటిమట్టం నమోదైన విషయం విదితమే. కాటన్ బ్యారేజీలోని 175 గేట్ల ద్వారా 11.35 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరో రెండు అడుగులకు చేరితే ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. ఎగువ నుంచి వరద ఉధృతంగా రావటంతో ప్రవాహ ఉధృతి మరింత పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 12,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 14.57 మీటర్ల నీటిమట్టం ఉంది. కొవ్వూరులోని పల్లిపాలెం, సీతానగరంలోని ములకల్లంక ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి వరద నీరు పోటెత్తుతుండటంతో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇప్పటికే పలు లంక గ్రామాలకు వెళ్లే కాజ్‌వేలు నీట మునగడంతో పడవలపైనే ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

కొవ్వూరు గోష్పాద క్షేత్రం స్నాన ఘట్టం పూర్తిగా వరద ముంపు లోనే ఉంది. రెవెన్యూ పోలీస్ అధికారులు ప్రజలను నదిలోకి వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. వరద ఉధతి అధికంగా ఉన్న నేపథ్యంలో గోష్పాద క్షేత్రంలో స్నానాలకు ఎవరినీ అనుమతించడం లేదు.

వరద నీటిలో పూర్తిగా మునిగిపోయిన అప్పనపల్లి స్నానఘట్టం

ధవళేశ్వరంలో గోదావరి ఉధృతి

పెరుగుతున్న వరద

మామిడికుదురు : అప్పనపల్లి కాజ్‌వేపై ఆదివారం రెండడుగుల మేర వరద నీరు ప్రవహిస్తోంది. పెదపట్నంలంక, బి.దొడ్డవరం, అప్పనపల్లికి రాకపోకలు సాగించే ప్రధాన రహదారి కావడంతో ఆదివారం నుంచి రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. మూడు లంక గ్రామాల ప్రజలు 20 రోజుల నుంచి వరద దోబూచులాటతో అవస్థలు పడుతున్నారు. అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానం స్నానఘట్టం ఆదివారం పూర్తిగా వరద నీట మునిగిపోయింది. పాశర్లపూడి, పల్లిపాలెం, శ్రీరామపేట, పెదపట్నం అరుంధతిపేటలను వరద నీరు చుట్టుముట్టింది. ఈ నెలలో మూడుసార్లు వరద ముంచెత్తడంతో పశుగ్రాసం లభ్యం కాని పరిస్థితులు నెలకొన్నాయని పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద దోబూచులాటతో పనుల్లేక అవస్థలు పడుతున్నామని గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ కోనసీమలో అవస్థలు

అమలాపురం కోనసీమలోని వశిష్ట, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి పాయల్లో ఆదివారం కూడా నిలకడగా కొనసాగింది. పి.గన్నవరం మండలం చాకలిపాలెం కనకాయలంక కాజ్‌వే మామిడికుదురు మండలం అప్పనపల్లి, అయినవిల్లి మండలం ఎదురుబిడెం కాజ్‌వే ముంపులో ఉన్నాయి. స్థానిక గ్రామాలకు చెందిన ప్రజలు కాజ్ వేలపై నడిచి వెళ్లేందుకు లేక పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. అయినవిల్లి మండలంలోని అయినవిల్లిలంక, వీరవల్లిపాలెం, అద్దంకివారిలంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో లోతట్టు ప్రాంతంలో ఉన్న పలు కొబ్బరి, అరటి కూరకాయల పంటలు నీట మునిగాయి అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గోగన్నమఠం-బెండమూర్లంక, ఓడలరేవు-కరవాక రేవుల్లో పడవ ప్రయాణాలను నిలిపివేసారు.

వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలించిన

ముమ్మిడివరం : వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు నియోజకవర్గ ప్రత్యేకాధికారి డ్వామా పీడీ వి.మధుసూదనరావు తెలిపారు. మండలంలో మళ్ళీ వరద ఉధృతి పెరగడంతో వరద ప్రభావిత గ్రామాలైన లంకాఫ్ ఠానేలంక, గురజాపులంక, కూనలంక, కమిని తదితర ముంపు ప్రభావిత గ్రామాల్లో ఆదివారం మధుసూదన్ స్వయంగా ముంపు ప్రాంత వాసులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలను ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేశామని, ప్రమాదమేమీ లేదని, వరద తగ్గుముఖం పట్టిందని, భయాందోళనలు చెందవద్దని తెలిపారు.

స్తంభించిన రాకపోకలు

కపిలేశ్వరపురం : ఎగువ ప్రాంతాల్లో విస్తతంగా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నది వరద ఉధృతంగా పెరిగింది. దీంతో నదీ పరీవాహక ప్రాంతాలైన కోరుమిల్లి, కపిలేశ్వరపురం, తాతపూడి, కేదార్లంక, వీధివారిలంక, నారాయణలంక, అద్దంకివారిలంక, పల్లపులంక గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పలుచోట్ల లంక పొలాల్లోకి వరదనీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు లోతట్టు ప్రాంతాల్లో ఇటుక బట్టీలకు నీరు చేరింది. వరద ఉధతి కారణంగా కపిలేశ్వరపురం, కోరుమిల్లి, తాతపూడి, పుష్కర ఘాట్లకు వరద నీరు ప్రవహిస్తోంది. వరద ఉధతి కారణంగా అరటి, కంద, మొక్కజొన్న, కూరగాయలు, తదితర పంటలు నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. వరద పరిస్థితులను రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది, పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

104 ఉద్యోగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల సమస్యలపై జిల్లా కమిటీ సమావేశం ఆదివారం అమలాపురం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ పేదల ముంగిటకు వైద్య సేవలను అందించడంలో 104 సేవలు ఎంతో ప్రాముఖ్యతను చాటుకున్నాయన్నారు. కానీ ఉద్యోగులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. అక్రమంగా బదిలీలు చేస్తున్నారని ఆ బదిలీలను వెంటనే ఆపాలన్నారు . ఉద్యోగులకు భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం నుంచి తగ్గించిన జీతాలు, బకాయిలతో సహా ఇప్పించాలని అన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని ధరలకు అనుగుణంగా 104 ఉద్యోగులందరికీ జీతాలు పెంచాలని అన్నారు. మాజీ యాజమాన్యం అయిన అరబిందో సంస్థ నుంచి బకాయిలను చట్టపరమైన చెల్లింపులను ఉద్యోగులకు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలన్నారు. 104 ఉద్యోగులకు స్లాబ్ సిస్టం అమలు చేయాలని, క్యాజువల్ లీవులు, ఎర్న్ లీవులు, పబ్లిక్ హాలిడేస్, గుర్తింపు కార్డులు, ప్లే స్లిప్పులు అమలు చేయాలన్నారు. వాహనాలకు సరిపడా సిబ్బందిని నియమించాలని, బఫర్ ఉద్యోగులను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రతినెల యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు ఉద్యోగ సంఘం ప్రతినిధులతో కలిసి గ్రీవెన్స్ జిల్లాలో ఏర్పాటు చేయాలన్నారు. కండిషన్‌లో లేని 104 వాహనాలను తక్షణమే మార్పు చేసి ఎప్పటికప్పుడు రిపేర్లు పూర్తి చేయాలని, వాహనాలకు ఫిట్నెస్లు వెంటనే చేయించాలి అన్నారు. 104 ఉద్యోగులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ చట్ట ప్రకారం అమలు చేసి ఈఎస్ఐ పరిధి దాటిన ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. వివిధ కారణాల చేత విధుల నుండి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్.సతీష్, ప్రధాన కార్యదర్శి జగ్జీవన్‌రావు, కోశాధికారి ఆనంద్ వర్కింగ్ ప్రెసిడెంట్ వనసర్ల శ్రీనివాసరావు కమిటీ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం

నేడు యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజాసమ స్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు సెప్టెంబర్ 1న సోమవారం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండల కేంద్రాలు, నాలుగు పురపాలక సంఘ కార్యాలయాలు, మూడు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల్లో అర్జీలు యథావిధిగా స్వీకరిస్తారని పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని గోదావరి భవన్ నందు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు వినతి పత్రాలను స్వీకరించనున్నట్టు వివరిం చారు. ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆయా స్థాయి లలో నిర్వహించే వేదిక లను వద్దకు వెళ్లి అధికా రులు దష్టికి సమస్యలను తెచ్చి తగు పరిష్కార మా ర్గాలు కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీ కోసం వెబ్‌సైట్‌లో ప్రజలు తమ సమస్యల అర్జీలను నేరుగా నమోదు చేసుకొనవచ్చునన్నారు. ఇందులో దాఖలైన అర్జీల స్థితి, సంబంధిత సమా చారాన్ని తెలుసు కునేందుకు 1100 నంబరుకు ఫోన్ చేయవచ్చునని అన్నారు.

శెట్టిబలిజ సంఘం అధ్యక్షునిగా పాపయ్య

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

పేరూరు తోట్లపాలెం విజయ బేతాళ స్వామి శెట్టిబలిజ సంఘం అధ్యక్షునిగా 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న బొంతు పాపయ్యను కొనసాగించాలని సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఆదివారం అధ్యక్షులు బొంతు పాపయ్య ఇంటి వద్ద ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షులుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, సంఘ సలహాదారులు, కార్యవర్గాన్ని ఎంపికచేశారు. దసరా ఉత్స వాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు.

జ్ఞాపికలు, సర్టిఫికెట్లతో కళాకారులు, విద్యార్థులు

ముగిసిన తెలుగు వెలుగులు

ప్రజాశక్తి- ఐ.పోలవరం

వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆగస్టు 29వ తేదీ నుంచి ఆరుద్ర జయంతి గత నెల 31వ తేదీ వరకు ఐ.పోలవరంలో తెలుగు వెలుగుల కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమం ముగిసింది. విద్యార్థులకు కూచిపూడి నృత్యప్రదర్శనలు, కవి సమ్మేళనం, గాన విభావరి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి జ్ఞాపికలను బహూకరించారు. పలువురు కవులు, కళాకారులను ఘనంగా సన్మానించారు. తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రతి సత్తిబాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, విత్తనాల వరప్రసాదరావు, ఏఎస్ఎన్ మూర్తి, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో అన్నదానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక తూర్పుపేట రామాలయం వద్ద ఆదివారం గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. యాత్రికులు పాల్గొన్నారు

కార్టూ'నిజం'

ఉద్యోగ విరమణ చేసిన వారికి ఘన సత్కారం

మడికిలో హెచ్‌ఎం రామచంద్రంను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సభలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన తోటి ఉపాధ్యాయులు తదితరులు ఘనంగా సన్మానించారు.

హెచ్‌ఎం రామచంద్రం సేవలు ఆదర్శనీయం

ఆలమూరు: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా వృత్తి జీవితాన్ని ఆరంభించి స్కూల్ అసిస్టెంట్‌గా, హెచ్‌ఎంగా ఉద్యోగోన్నతులు పొంది విద్యాశాఖలో 35 ఏళ్ల పాటు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన వైవి.రామ చంద్రం సేవలు పలువురికి ఆదర్శనీయమని ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ అన్నారు. గత నెల 31న ఆదివారం రామచంద్రం ఉద్యోగవిరమణ సభ వడికి ఎంపిపి పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ప్రముఖులు హాజరై రామచంద్రం ఆయన సేవలను కొనియాడారు. అలాగే రామచంద్రం దంపతులకు దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉండ్రాసపు లక్ష్మి మౌనికచిన్న, కూటమి నేతలు దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి కృష్ణ, ఈదర రమేష్, పాలూరి బుల్లబ్బాయి, ఉపాధ్యాయ సంఘాల నేతలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచి సమాజాన్ని తీర్చిదిద్దడం లో కీలక పాత్ర

మామిడికుదురు: మంచి సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని ఎంఇఒ-2 మోకా వెంకన్న బాబు అన్నారు. నగరంలో ఎంపిపి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం బావిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం ఎస్‌జిటి ఉపాధ్యాయురాలు మందపాటి సరోజ ఉద్యోగ విరమణ సభ ఆదివారం నిర్వహించారు. వెంకన్నబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సరోజ ఉపాధ్యాయురాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు ఈ సందర్భంగా సరోజ, మోహన్‌కుమార్ దంపతులకు ఉపాధ్యాయ సంఘాలు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు, సహ ఉపాధ్యాయులు, బంధుమిత్రులు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆమె సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఇఒ నీతిపూడి చంద్రరావు, కుసుమ శ్రీధర్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ జాలెం ఉమా పార్వతి సుబ్బారావు, ఉపాధ్యాయులు సిహెచ్.కేశవరావు, కారుపల్లి కళ్యాణ బాబు, కొమ్ముల వీర రాఘవరావు వివిధ ఉపాధ్యాయ సంఘాలనాయకులు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు .

నగరంలో ఎస్‌జిటి ఉపాధ్యాయిని సరోజ, మోహన్ కుమార్ దంపతులకు సత్కారం

నేడు గొల్లవిల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సం దర్భంగా ఈ నెల 1న సోమవారం గొల్లవిల్లి నిమ్మకాయల చినరాజప్ప కళ్యాణ మండపం లో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహి స్తున్న ట్టు ఆదివారం జనసేన నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ కీశే నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో అమలాపురం మెడ్ యునైటెడ్ ఆసుపత్రి వైద్యనిపుణులు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు, పలు రకాల గుండె, పొట్ట సంబంధిత పరీక్షలు చేస్తారని అన్నారు. సర్వేకల్, నోరు, ప్రోస్టేట్, మెమోగ్రఫీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఇసిజి, అల్ట్రాసౌండ్ స్కాన్, 2డి ఇకో పరీక్షలు వైద్యుల సలహాలు మేరకు, డిజిటల్ ఎక్స్ రే, క్రియోటినిన్, కిడ్నీ, లివర్ పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సూర్యచంద్రరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

కాపు ఉద్యమ నేత నల్లా సూర్య చంద్రావు 13వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. అమలాపురంలో ఉన్న సూర్యచంద్రరావు విగ్రహానికి ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆక్వా అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా భీమనపల్లికి చెందిన జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఆయన సతీమణి దేశంశెట్టి నాగరత్నకుమారి ప్రస్తుతం భీమనపల్లి ఎంపిటిసి సభ్యురాలుగా ఉన్నారు. ఈ మేరకు ఆదివారం టిడిపి అధి ష్టానం నుంచి వచ్చిన నియామక పత్రాలు లక్ష్మీనారాయణ అందుకున్నారు. గత 30 ఏళ్లకు పైగా టిడిపికి సేవలం దిస్తున్న లక్ష్మీ నారాయణకు పదవి లభించడంపై పార్టీ శ్రేణు లు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. పదవి చేపట్టిన లక్ష్మీనారాయణను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు, ఎంపీ గంటి హరీష్ మాదుర్, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, సహకార సొసైటీ అధ్యక్షుడు ఆకేటి పెద్ద, కూటమి నాయకులు అభినందించారు.



దేశంశెట్టి లక్ష్మీనారాయణ

నిమజ్జనంలో పాటించాల్సిన నిబంధనలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా ఎస్‌పి బివి.కృష్ణా రావు ఆదేశాల మేరకు అమలాపురం డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ వినాయక చవతి సం దర్భంగా గణేష్ మండపాల వద్ద భద్రత చర్యలు, నిమజ్జన సమయం లో పాటించ వల సిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాలు, వరదలు కారణంగా చెరువులు, గోదావరి నది ప్రవహాలు ఎక్కువగా ఉన్నందున నిమజ్జన సమ యంలో యాత్రికులు జారి పడే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాలలో ప్రభుత్వ అధికారుల సూచనలు విధిగా పాటించాని, నిమజ్జన ప్రదేశాలకు చిన్నపిల్లలు, మహిళలు తీసుకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉత్సవ కమిటి ముందుగా తీసు కున్న అనుమతుల ప్రకారం, తెలియపర్చిన సమయం ప్రకారం చెప్పిన ప్రదేశాలలో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. పోలీసులకు సమాచారం తెలపకుండా నిమజ్జన ఊరేగింపు ఎట్టి పరిస్థితిలోనూ జరపరాదన్నారు. అదేవిధంగా నిమజ్జన ఊరేగింపు ముందు చెప్పిన మార్గము, పోలీస్ వారు నిర్ణయిం చిన రూటు నందు మాత్రమే వెళ్లాలన్నారు. మద్యం గాని మరి ఏవిధమైన మత్తు పానీయాలు గాని సేవించి నిమజ్జన ఊరేగింపు నందు పాల్గొనరాదన్నారు. అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి ఈ సందర్భంగా తెలియజేశారు.

పోరాటాల ఫలితమే జిఒ 116

- అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి
- మినీ వర్కర్ల ఆధ్వర్యంలో అభినందన సభ

ప్రజాశక్తి - అమలాపురం

సిఐటియు ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమే ప్రభుత్వం జిఒ 116 విడుదల చేసిందని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనీ మినీవర్కర్ల అందరినీ మెయిన్ వర్కర్లుగా మారుస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 116 ఇవ్వ డం పట్ల మినీ వర్కర్లు హర్షం వ్యక్తంచేశారు. ఈ సంద ర్భంగా అమలాపురం సిఐటియు కార్యాలయంలో ఆదివారం మినీవర్కర్ల అభినందన సభ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లా డుతూ 2023లో 42 రోజులు సమ్మెలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడం కోసం అనేక పోరా టాలు చేశామని అన్నారు. ఆ పోరాటాల ఫలితమే ఈ ప్రభుత్వం జిఒ విడుదల చేసిందని అన్నారు. 2012 -13 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా వేసిన మినీ వర్కర్ పోస్టులను దాదాపు 12 సంవత్సరాలు హెల్పర్ లేకుండా అంగన్‌వాడీ సెంటర్ నడపడం ఇబ్బంది అయ్యేదని అన్నారు. అయినా తట్టుకుని వర్క్ చేశామని పైగా ఆన్లైన్ వర్క్ వచ్చిన తర్వాత ప్రీస్కూలు కుంటుబడి ఆన్లైన్ వర్క్‌కి సమయం అంతా సరిపోయేదన్నారు. అనేక ఇబ్బం దులు పడ్డామని సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని ఇప్పటికీ ప్రభుత్వం స్పందించి జిఒ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిఒ అమలు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మినీ వర్కర్స్ యూనియన్ నాయకులు జై భీమ్ కళ్యాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె.సుజాత ముమ్మిడివరం, రాజోలు, అమలాపురం, రామచంద్రపురం, కొత్తపేట, పి.గన్నవరం ప్రాజెక్టు నుంచి మినీ వర్కర్లు పాల్గొన్నారు.

అభినందన సభలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

వ్యవసాయ రంగంలో డ్రోన్లను వినియోగించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వ్యవసాయ రంగంలో రైతులు డ్రోన్లు వినియోగించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. డ్రోన్ల వినియోగం అన్ని విధాల రైతుకు శ్రేయ స్కరమని పెట్టుబ డిని గణనీయంగా తగ్గించేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడు పడుతుందని ఆదివారం స్థానిక మండల పరిధిలోని ద్రాక్షారామంలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రామచంద్రపురం, కె.గంగవరం మండలాల రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ కిసాన్ డ్రోన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొత్తం 7 డ్రోన్లను ఏడు రైతు గ్రూపులకు రూ.68.60 లక్షల విలువైన డ్రోన్లను పంపిణీ చేశారు .వీటిలో రూ.54.88 లక్షలను ప్రభుత్వం సబ్సిడీగా అందించిందని అన్నారు. ఈ మొత్తం వ్యయంలో రూ.13.72 లక్షలు రైతు వాటాగా చెల్లించారన్నారు. ఇప్పటికే డ్రోన్ల వినియోగంపై పైలట్లకు 15 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. స్వామి అయ్యప్ప, శ్రీనివాస్, శ్రీరామ్, వెంకటేశ్వరరావు, కోదండరాం, వీరభద్ర, శివ శంకర్, రైతులకు డ్రోన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ అక్కల రిశ్వంత రాయ్, వ్యవసాయ అధికారి గురుమూర్తి, మణిదీప్ వ్యవసాయ శాఖ ఎడిఎ నాగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో రైతులకు డ్రోన్లు అందజేస్తున్న మంత్రి సుభాష్

స్త్రీ శక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగం

స్త్రీ శక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ద్రాక్షారామలో నియోజకవర్గస్థాయి "స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకం సక్సెస్ సమావేశం' ఆదివారం నిర్వహించారు.మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. కుటుంబ వ్యవస్థలో ముఖ్య భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందు కోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల భారం పడుతుందని అన్నారు. ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఎపిఆర్‌టిసికి చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, బళ్ళ లక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున వీర మహిళలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చెట్లను నరికిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

గోర్స గ్రామంలోని సీతారామస్వామి దేవాలయ భూముల్లో చెట్లను నరికించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ భూముల్లో ఎటువంటి వ్యవసాయ పనులు చేపట్టవద్దని కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా పలువురు వ్యవసాయ పనులను చేపట్టడమే కాకుండా గట్లపై చెట్లను ఆదివారం నరికివేశారు. దీంతో సర్పంచ్ రొంగల వీరబాబు గ్రామస్తులతో కలిసి చెట్లను నరికివేసిన వారిపై తహశీల్దార్ చిన్నారావుకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే తహశీల్దార్ ఆదేశాలతో విఆర్ఒ కిషోర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.వెంకటేష్ తెలిపారు.

పేకాడుతున్న వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి - మండపేట

మండపేటలో పేకాట ఆడుతున్న కొంతమంది వ్యక్తులను శనివారం రాత్రి అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు మండపేట టౌన్ సిఐ సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గత నెల 30న రాత్రి సమయంలో పట్టణంలో కొండపల్లి వారి వీధిలో కొంతమంది వ్యక్తులు పేకా ట ఆడుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. అక్కడికి వెళ్లగా 10 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబ డ్డారన్నా రు. వారి వద్ద నుంచి రూ 66,500, 104 పేకలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసినట్లు సిఐ తెలిపారు.

హత్యాయత్నంపై కేసు నమోదు

ప్రజాశక్తి - రావులపాలెం

వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ శేఖర్‌బాబు ఆదివారం తెలిపారు. వివ రాలు ఇవి.. మండల పరిధి రావులపాడు గ్రామానికి చెందిన మానేపల్లి సురేష్ పాతకక్షల నేపథ్యంలో గత నెల 30న రాత్రి అదే గ్రామానికి చెందిన బద్దే రాజుపై దాడి చేశాడు. ఈ ఘట నలో రాజుకు తీవ్రగాయాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రాజు రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీనిపై రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివారం రోడ్డు ప్రమాదంలో సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామానికి చెందిన ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. బొబ్బిల్లంకకు చెందిన మర్రెడ్డి ఫణీంద్ర కుమార్ (32), పోలిన ప్రమోద్ కృష్ణ మారేడుమిల్లి నుంచి బైక్‌పై వస్తున్నారు. దేవరపల్లి సమీపంలోకి రాగానే వారి బైక్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి, గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం: తోట రాజు

ప్రజాశక్తి - యానాం

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త తోటరాజు వెల్లడించారు. ఆదివారం స్థానిక ఫెర్రీరోడ్డులో గాజుల గార్డెన్‌లో 'ఊరికోసం నేను' అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒఎన్‌జిసి పైప్‌లైన్ లీక్ ప్రమాదంతో తీరప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని అన్నారు. దీనిపై ఎల్‌జి కైలాషనాథన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గపరిధిలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి తాను కృషి చేస్తానని అన్నారు. అందుకోసం స్వతంత్ర అభ్యర్థి గానైనా, ఏదో ఒక పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేస్తానని అన్నారు.

ప్రశాంతంగా డిటి నియామక పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖలో 30 డిప్యూటీ తహశీల్దారు పోస్టుల భర్తీకి ఆదివారం రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 6 పరీక్షా కేంద్రాలలో 1953 మంది అభ్యర్థులు హాజరుకావాల్సివుండగా 1547 మంది హాజరయ్యారు. 406 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. రాతపరీక్షకు 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఇద్దరు అభ్యర్థులను సిబ్బంది పరీక్షహాలులోకి అనుమతిం చలేదు. తాము హైదరాబాద్ నుంచి బస్సులో వచ్చామని దీంతో ఆలస్యం అయిందని తెలిపినప్పటికి వారు అనుమతి ంచకపోవడంతో అభ్యర్థులు నిరాశతో వెనుదిరిగారు.

మహిళ ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్

ప్రజాశక్తి - యానాం

ఎదుర్లంక - యానాం జిఎంసి బాలయోగి వారధిపై నుంచి గోదావరిలోకి దూక బోయిన యానాం గోపాల్ నగర్‌కు చెందిన ఓ మహిళను సిసీ పక్కీలో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ కాపాడారు. మోటార్ సైకిల్‌పై అటుగా వెళ్తున్న స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ నాగరాజు గోదవరిలో దూకుతున్న మహిళ చెయ్యి పట్టుకున్నారు. అటుగా వెళ్తున్న మరో నలుగురు సాయంతో ఆ మహిళలను రక్షించారు. భార్యా, భర్తల మధ్య వివాదమే ఆ మహిళ ఆత్మహత్యకు కారణంగా గుర్తించి, పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించారు. మహిళ ప్రాణాలను కాపాడిన నాగరాజును పలువురు అభినందించారు.

బుర్రకథ కళాకారులకు సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్డు వినాయకుడి గుడి సెంటర్లో బుర్రకథ కళారూపాన్ని ప్రదర్శించిన కళాకారులను సన్మానించారు. రామచంద్రపురానికి చెందిన బుర్రకథ కళాకారులు అల్లూరి సీతారామరాజు బుర్రకథ కళారూపాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. కళాకారుడు, జనసేన పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్త సందక శ్రీను కళాకారులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన, నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతోందని, పాఠశాలల్లో అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు తెలిపారు. గతేడాదితో పోలిస్తే జిల్లావ్యాప్తంగా అడ్మిషన్ల సంఖ్య పెరిగింది. స్టూడెంట్ కిట్స్ పంపిణీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో రోజురోజుకూ భరోసా పెరుగు తుందన్నారు. ఇంకా పలు అంశాలను ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో పంచుకున్నారు.

పాఠశాలల్లో ఏయే వసతులు కల్పిస్తున్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అవసరమైన వసతులన్నీ సమకూరుస్తున్నాము. మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, ఆట వస్తువులు, సైకిల్ షెడ్లు, తాగునీరు, బెంచీలు, గ్రీన్ బోర్డులు, ఫ్లోరింగ్ టైల్స్, మొక్కలు ఏర్పాటు చేశాము. ప్రతి పాఠశాలకూ స్మార్ట్ టివి సమకూరుస్తున్నారు. పాఠశాల విద్యా కమిటీలు భవిష్యత్తులో పిల్లలు బాధ్యతగా మెలిగేందుకు వారిని భాగస్వామ్యం చేసేలా కమిటీలు వేయడం జరిగింది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల భారం భరించలేక జిల్లావ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సర్కారు బడుల్లో చేరుతున్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ చేశారా..

జిల్లాలో వివిధ యాజమాన్యాల పరిధిలో 1,575 పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలు 956, ఎయిడెడ్ 20 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 2,46,748 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కావల్సిన పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలను ఇప్పటికే పంపిణీ చేశాము. అవసరమైన నోటు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. యూనిఫామ్, బ్యాగ్స్, బెల్ట్‌లు, షూస్ అందజేశాము. జిల్లావ్యాప్తంగా విద్యార్థు లందరికీ పంపిణీ కూడా పూర్తి చేశారు.

పాఠశాలల్లో పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వస్తున్నాయి.

ఈ కిట్లలో మూడు జతల యూనిఫామ్స్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, ఒక సెట్ పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ వంటివి ఉంటాయి. అధికారులు విధిగా పాఠశాలలకు వెళ్లి పర్యవేక్షించాల్సిందే. అక్కడ లోటుపాట్లను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి. జాబ్ చార్టు ప్రకారం పాఠశాలలు తనిఖీ చేసి ఉన్నతాధికారులకు నివేదించాలి. ఇప్పటికే జిల్లా, ఉప, మండల విద్యాశాఖాధికారులు, సెక్టోరియల్ అధికారులు తప్పక

పర్యవేక్షించాలని ఆదేశించాం. నిర్లక్ష్యం చేసిన వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటాం.

పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారు.

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందు ఇప్పటికే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాము. ఈ మేరకు విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు గుర్తించటంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. స్కూలు పనిగంటలు అనంతరం విద్యార్థులందరికీ అదనపు తరగతులు సాయంత్రం 5.30 గంటల వరకూ నిర్వహిస్తున్నాము. వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నాము.

రిటైర్డ్ హెచ్‌ఎం సోమసుందరాన్ని సన్మానిస్తున్న ఎంపిపి భవాని తదితరులు

రిటైర్డ్ హెచ్‌ఎం సోమసుందరానికి సన్మానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేగయమ్మపేట హైస్కూల్లో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వడ్లమాని సోమసుందరంను ఆదివారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా మండల అధ్యక్షురాలు అంబటి భవాని పాల్గొని ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడుగా సోమసుందరం హైస్కూల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, ఆరోగ్యం బాగా లేకపోయినా పాఠశాల అభివృద్ధికి శ్రమించా రని కొనియాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ప్రశం స నీయమని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వేగయమ్మపేట సర్పం చ్ తుకారం, ఎంఇఒ-1 తాడి వీర రాఘవరెడ్డి, ఎంఇఒ-2 నాగేశ్వరి, తెలగాని తిలక్ బాబు, ఆరవ విస్సు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని సోమసుందరాన్ని దుశ్శాలువాలతో, పూలమాలలతోనూ సన్మానించారు.

శిరంగు కుటుంబీకుల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పేదల విద్య, వైద్యానికి శిరంగు కుటుంబీకులు అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. భీమనపల్లి మాజీ సర్పంచ్,మాజీ సొసైటీ అధ్యక్షులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శిరంగు సత్తిరాజు(బాబు)ను ఆదివారం సూదాపాలెం లోని ఆయన స్వగృహం వద్ద గ్రామానికి చెందిన కోలపల్లి ఈశ్వర భగవానులు ఆధ్వర్యంలో పౌర సన్మానం జరిగింది. బాబు. జడ్‌పిటిసి మాజీ సభ్యురాలు గంగాభవాని దంపతులను దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ యాళ్ల లక్ష్మీనారాయణ, వైసిపి జిల్లా మహిళా రైతు విభాగాల అధ్యక్షులు వంగా గిరిజ కుమారి, జిన్నూరి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద, నాయకులు ఆకేటి బాబులు, ఇళ్ల కృష్ణ,యాళ్ల చిన్న నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

వరద ప్రభావిత ప్రాంతాల్లో డిఆర్‌డిఎ పీడీ పర్యటన

ప్రజాశక్తి - పి.గన్నవరం

వరద ప్రభావిత లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుం టున్నామని మండల ప్రత్యేకాధికారి డిఆర్‌డిఎ పీడీ జయ చంద్రగాంధీ తెలిపారు. పి.గన్నవరం మండల కనకాయలంక, మానేపల్లి శివారు పల్లిపాలెం,శివాయిలంక, లంకల గన్నవరం ప్రాంతాలను ఆదివారం ఆయన సందర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మర పవలలో ప్రయాణించే వారు విధిగా లైఫ్ జాకెట్లు ధరించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహశీల్దార్ పి.శ్రీ పల్లవి, ఆర్ఐ డాంగే, విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శులు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

శివాయిలంక, కనకాయలంకల్లో పర్యటించిన డిఆర్ డిఎ పీడీ గాంధీ

అన్నంపల్లిలో జరిగిన గడప గడపకు రాజ్యాంగ సభ

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పౌర హక్కులను కాపాడే రాజ్యాంగాన్ని పరి రక్షించుకోవలసిన బాధ్యత అం దరిపై ఉందని నియోజకవర్గ రాజ్యంగ పరిరక్షణ సమితి పేర్కొంది. మండలంలోని అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని రాంజీ నగర్ లో ఆదివారం 'గడపగడపకు భారత రాజ్యాంగం అనే కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగం పై అవగాహనా సద స్సు జరిగింది. ఈ సదస్సునుద్దేశించి కమిటీ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ మాట్లా డుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలు మరియు స్త్రీలు తమ హక్కులను తెలుసుకుని రాజ్యాధికారకాంక్ష దిశగా అడుగులు వేయాలని సూచించారు. దళిత, బహుజనులపై నిత్యం జరిగే దాడులను తిప్పి కొటాలంటే ఆయా వర్గాలు రాజ్యాధికారం చేజిక్కిం చుకునేందుకు ఐక్యం కావాలన్నారు. అంతే కాకుండా బడుగు, బలహీన వర్గాలు విద్యావంతులైనపుడే మార్పు సాకరమౌతుందన్నారు. కార్యక్రమంలో కుంచె చిన బాబు, ఎం.ఆశీర్వాదం, జెవివి.సత్యనారాయణ, గ్రామానికి చెందిన గుత్తాల వెంక టేశ్వరరావు, పంతగడ వెంకటేశ్వర రావు, బీర సుబ్బారావు, కాశి సునీల్‌కుమార్, అశోక్, గుదే వెంకట్రావు, గుత్తాల చైతన్య కుమార్, గుర్రాల బుజ్జి, డప్పు మూర్తి లతో పాటు యువకులు పాల్గొన్నారు.

పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్‌ను సన్మానిస్తున్న పార్ట్ టైం ఇనస్ట్రక్టర్స్ జిల్లా కమిటీ

సేవా పురస్కార గ్రహీత చంద్రకుమార్‌కు సత్కారం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జడ్పిఉన్నత పాఠశాల పాలగుమ్మి లో పార్ట్ టైం ఇనస్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్ గా పనిచేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జెసి టి. నిషాంతి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సేవా పురస్కాన్ని స్వీకరించారు. మేరకు ఆదివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్‌ను అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్ట్ టైం ఇనస్ట్రక్టర్స్ కమిటీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిటిఐ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంట్రు సత్యనారాయణ, సీనియర్ పిటిఐ సాదా రామకృష్ణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఎ.శారద కృష్ణ, జిల్లా ట్రెజరర్ జె.అశోక్ బాబు, జెఎసి సెక్రెటరీ బత్తుల శ్రీనివాస్, మహిళా సభ్యురాలు వి. దుర్గ భవాని, క్రియేటివ్ హార్ట్స్ అధినేత ఆకొండి అంజి, జిల్లా పిటిఐలు పాల్గొన్నారు.

కుమార్‌కు ఉద్యోగోన్నతిపై హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు

సామర్లకోటలోని ఎపి సర్వే శిక్షణ అకాడమీకి జెడి అండ్ వైస్ ప్రిన్సిపల్ విధులు నిర్వహిస్తున్న సిహెచ్‌విఎస్ఎన్.కుమార్‌కు సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందడంపై చెముడులంకకు చెందిన జనసేన నేత, మాజీ సొసైటీ డైరెక్టర్ అడబాల వీర్రాజు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్టీ జోన్-1 లో గల శ్రీకాకుళం నుంచి ఎన్‌టిఆర్ జిల్లా వరకు కుమార్ రీజినల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారన్నారు. గతంలో కుమార్ అమరావతి రాజధాని లో 33 వేలు ఎకరాల భూమిని రికార్డ్ స్థాయిలో సర్వే నిర్వహించి పలువురి మన్ననలు పొందారన్నారు. దానికి గాను ఆయనకు సిఎం చంద్రబాబు నుంచి చీఫ్ మినిస్టర్ స్టేట్ అవార్డు అందుకున్నారని వీర్రాజు తెలిపారు. భవిష్యత్తులో కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

చింతలూరు ఉపాధ్యాయునికి రాష్ట్ర స్థాయి పురస్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఉడతా వెంకటేశ్వ రరావు రాష్ట్రస్థాయిలో పురస్కారాన్ని, ప్రశంసలను అందుకున్నారు. అమరావతిలో సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ మీడియా డిజిటల్ కంటెంట్, యాక్టివిటీ వర్క్ షాప్, రివ్యూ మీటింగ్ ప్రోగ్రాం నుంచి ప్రతిభా పురస్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశా రు. వారిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఇద్దరు ఎంపికైనారు. అందులో ఉడతా వెంకటే శ్వరరావు ఒకరు కావడం విశేషం. ఈ సందర్భంగా వెంక టేశ్వరరావుని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీని వాసరావు శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. విద్యార్థులకు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా బోధన చేయడం, వీడియోల రూపకల్పన, పాఠ్యపుస్తకాల్లో కంటెంట్‌ను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వెంకటేశ్వరరావు తయారుచేసిన బోధనోపకరణ సామగ్రి గురించి, అదేవిధంగా తన కు మార్తెను ప్రభుత్వ పాఠశా లలోనే చదివిస్తున్న విషయం తదితర అంశాలను తెలుసుకుని బి.శ్రీనివాసరావు అభినంది ంచినట్టు పురస్కార గ్రహీత వెంకటేశ్వరరావు ఆదివారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. త్వరలోనే ఈ 41మంది ప్రతిభా పురస్కారం పొందిన ఉపాధ్యా యులతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమావేశం ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు నాయ కులు, విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వరరావుని అభినందిం చారు.

తోటి ఉపాధ్యాయులతో వెంకటేశ్వరరావు

డిఎస్‌సి తెలుగు విభాగంలో శ్రీలక్ష్మికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి - రామచంద్రాపురం

మండలంలోని ఉండూరు గ్రామానికి చెందిన వరసాల శ్రీలక్ష్మి మెగా డిఎస్‌సి-2025లో తెలుగు సబ్జెక్టు లో 78.45 మార్కులు సాధించింది. తూర్పు గోదావరి జిల్లా షెడ్యూల్ గ్రూప్-3 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా ఉద్యోగ అవకాశం పొందారు. ఈ సందర్భంగా ఆమె విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మహిళలకు సమాన అవకాశాలు కల్పించిన మహిళా హక్కుల ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఆశించే అభ్యర్థులు తమ పిల్లలను ప్రాథమిక స్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని విజ్ఞప్తి చేశారు.



వరసాల శ్రీలక్ష్మి

సన్మానిస్తున్న వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సిబ్బంది

ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యాభ్యాసం కొనసాగించిన నలుగురికి ఉద్యోగ అవకాశాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ఎస్.నరసింహారావు ఆదివారం తెలిపారు. టీచర్ ఉద్యోగానికి కాట్రేనికోనకు చెందిన పంతాడి వీర వేణి, అదే మండలానికి చెందిన లంకె రామకృష్ణ పోలీస్ ఉద్యోగానికి, అమలాపురం మండలం తాండవపల్లి గ్రామానికి చెందిన జల్లి నాగమణి, కొత్తపేటకు చెందిన వట్టికూటి రాజేష్ కుమార్ పోలీసు ఉద్యోగానికి ఎంపికయ్యారు. కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కావడంతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. మనోహర్,కరాటం ప్రవీణ్, యాలంగి వరప్రసాద్,కే శ్రావణ్ దిలీప్,చోడే జాన్ పాల్, సిహెచ్ సంసోన్,డాక్టర్ కె హేమ విజిత,మల్లిపూడి విజయలక్ష్మి,వెంకటేష్,శ్రీనివాస,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆసుపత్రికి దారేది.?

రైతులు, వైద్యులకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ పశువైద్యశాలకు వెళ్లేందుకు దారి మార్గం లేక, వైద్యులు, రైతులు, సిబ్బంది ఇక్కట్లు కు గుర వుతున్నారు. ద్రాక్షారామం పశువైద్యశాల 15 సంవత్సరాల క్రితం నిర్మించారు. అయితే అప్పటి నుంచి పశువైద్యశా లకు కనీస రోడ్డు సదుపాయం లేకపోవడంతో వర్షం వచ్చినా నడిచేందుకు వీలు లేకుండా నీరు ఇక్కడ నిలబడి పోతోంది. దీంతో నిత్యం పశువులను తీసుకుని వచ్చే రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు.ద్రాక్షారామం పశువైద్య శాలకు పరిసర ప్రాంతాలైన తోటపేట, ఆదివారపు పేట, జుత్తుక పాలెం, వేలంపాలెం తదితర ప్రాంతాల నుండి రైతులు పశువులను వైద్యశాలకు తీసుకువస్తారు. అయితే ఇక్కడ రోడ్డు సదుపాయం లేకపోవడంతో రైతులు పశు వులను తీసుకువచ్చిన ప్రతిసారి ఇక్కడ నీటిలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక నిత్యం డ్యూటీలో ఉన్న వైద్యులు, కార్యాలయ సిబ్బంది బురద మట్టిలో నడిచి రావలసిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే పశువైద్యశాలకు రోడ్డు సదు పాయం కల్పించాలని పరిసర ప్రాంతాల రైతులు కోరుతు న్నారు. దీనిపై పశు వైద్యులు డాక్టర్ కృష్ణార్జున ను వివరణ కోరగా రోడ్డు లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉందని అ న్నారు. గ్రామపంచాయతీకి రోడ్డు సదుపాయం ఏర్పాటు చేయాలని సర్పంచ్ కి విజ్ఞప్తి చేశామన్నారు. దానికి వారు రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. వీలైనంత త్వరగా పశువైద్యశాలకు రోడ్డు సదుపాయం ఏర్పాటు చేయాలని, వైద్యశాలలో పెరిగిపోయిన తుప్ప లు, పిచ్చి మొక్కలు తొలగించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు లేక నిలిచిన వర్షం నీరు

పుస్తకాలు, పెన్నుల అందజేత

ప్రజాశక్తి - మండపేట

పట్టణం నాలుగో వార్డు తరవాణిపేటలో వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి పూజ మహోత్సవాల్లో భాగంగా ఆది వారం విద్యా గణపతిపూజ ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా హాజరైన ఎస్ఇసి ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, మండపేట మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న చిన్నా రులకు పుస్తకాలు, కలములు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుండు రామ తులసి, పట్టణ టిడిపి అధ్యక్షుడు మచ్చా నాగు, ఆలయ కమిటీ సభ్యులు గుండు వీర తాతరాజు, గ్రంధి బుల్లిబాబు, జర్నలిస్ట్ జాయన సాయి సత్యనారాయణ, జర్నలిస్ట్ మోహన్‌రావు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి చెందిన మావుడూరి పాపారావు S/o. నాగేశ్వరరావు అనునాకు కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ అఫీసునందు రిజిస్ట్రార్ చేయబడిన **R.S/No.508** గల డాక్యుమెంట్ **నెంబరు 482/1998** దస్తావేజులు మా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ నిమిత్తం కొవ్వూరు వెళ్ళి చుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ అడ్రసుకు ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

మావుడూరి పాపారావు
S/o.నాగేశ్వరరావు
అనంతలక్ష్మి కాలని, దొమ్మేరు గ్రామం
కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
సెల్.9603087666

పత్రికా ప్రకటన



కీ॥శే॥లు **బలభద్ర రామారావు.**(లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామ పంచాయతీ,D.No. 1-100,కాపురస్తులు బలభద్ర రామా రావు, S/o. నరసింహంగారి కుమారుడు బలభద్ర ఉప్పరయ్య ఇచ్చిన పత్రికా ప్రకటన.
నా తండ్రి బలభద్ర రామారావు గారు గోపవరం గ్రామంలో మా ఇంటి వద్ద **14-2-1987** సం.రం.లో మరణించారు. వీరి మరణం గోపవరం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు.ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

బలభద్ర ఉప్పరయ్య
S/o బలభద్ర రామారావు (లేటు),
D.No. 1-100 గోపవరం గ్రామం,
ఉప్పలగుప్తం మండలం,
సెల్ నెం.9440826338.

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
O.S.No.202/2023

Between:-
బొడ్డు వెంకట మురళీ కృష్ణ ...వాది
మరియు
పడాల మాచరావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

D5. రిషిక్ బిల్డర్స్, రి.ప.బై మెనేజింగ్ పార్టనర్ పసుపేలేటి షాలీని, భర్త పసుపులేటి సుశీల్ కుమార్, పెన్నర్ అసోసియెషన్ బిల్డింగ్, ఫస్ట్ ఫ్లోరు, టి.ఎస్.నెం. 1080, మెయిన్‌రోడ్, పెద్దాపురం గ్రామం పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
D6. పసుపేలేటి షాలీని, భర్త పసుపులేటి సుశీల్‌కుమార్, డోరునెం.19-1-322/1, బ్యాంక్ కాలనీ, జి-4, కింగ్స్‌ఒపెర, సాయినగర్, పెద్దాపురంగ్రామం పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు దావాలో 5వ మరియు 6వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావాసమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.22-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వింజమూరి వెంకటరావు
అడ్వకేట్,రామారావుపేట
కాకినాడ కాకినాడ
ది.01-09-2025 సెల్.9866550610

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ
I.A.No.1641/2019, I.A.No1642/2019, I.A.No.1643/2019,I.A.No.1644/2019, I.A.No.1344/2019in L.A.O.P.No.6/2001

Between:-
గోర్రెల పద్మావతి మరియు వగైరాలు ...పిటీషనర్స్
మరియు
The Land Acquisition Officer and Special Deputy Collector, A.P.I.I.C. Visakhapatnam, Camp Office at Kakinada (Referring Officer) and others ...రెస్పాండెంట్స్

To రెస్పాండెంట్స్
R.17 పాట్నీడి తులసి, భర్త రామకృష్ణ,గొరస, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
R.18 నందిపాటి రాఘవమ్మ భర్త బాబురావు, పండూరు, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
R.19 చీకట్ల పార్వతి,భర్త తిరుపతిరావు(లేటు) యాల్ల వారి వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా.
R.20 పబ్బినీడి పద్మావతి భర్త రాంబాబు, గురజనాపల్లి, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా.
R.21 చీకట్ల రమాదేవి, భర్త నారాయణరావు, కోటిపల్లి, రామచంద్రాపురం, అంబేద్కర్ కోనసీమ జిల్లా.
పై నెంబరు పిటిషన్స్‌లో మీకు 17to21 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.12-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వింజమూరి వెంకటరావు
అడ్వకేట్,రామారావుపేట
కాకినాడ కాకినాడ
ది.01-09-2025 సెల్.9866550610

వేలం ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.03/2018 in OS.53/2017 SCJ.Kovvur, Nellore District.

Between:-
Paritala Harikrishna ...DHR
And
Boosi Rajkumar ...JDr

పై నెంబరు అమలు గ్రంధములోDHr కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం. JDr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని DHr వేలంకు తీసుకొని వచ్చుచున్నారు. సదరు వేలం **ది08-09-2025వ** తేదీన వాయిదా అయి వున్నది. సదరు వేలం పైకోర్టువారు వాయిదా నాడు ఉదయం **గం॥10.30 ని॥లకు** లగాయతు వేలం జరపబడును. మిగిలిన వివరములకుDHr నుగాని, DHr అడ్వకేటుగారి వద్ద తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, అమలాపురం సబ్ రిజిస్ట్రారులో చేరిన సమనస గ్రామం తాలూకు JDr తాలూకు JDr కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తుములు గల
అయిటమ్‌నెం.1:- రి.స.నెం.127/2బి2 లో య0-22ట్లుకు హద్దులు:
తూర్పు:- గంట సూర్యనారాయణమూర్తిగారి భూమి
దక్షిణం:- గొల్లపల్లి సీతమ్మగారి భూమి
పడమర:- గంట సూర్యనారాయణమూర్తిగారి భూమి
ఉత్తరం:- సత్తి సుశీలగారి భూమి
అయిటమ్ నెం.2:- రి.స.నెం.130/1రు లో య.0-30ట్లుకు హద్దులు:
తూర్పు:- వాకపల్లి రత్నంగారి భూమి
దక్షిణం:- వాకపల్లి రత్నంగారి భూమి
పడమర:- వాకపల్లి రత్నంగారి భూమి
ఉత్తరం:- సత్తి వెంకట నర్సింహరావు వగైరాల భూమి పై హద్దులు మధ్యగల రెండు అయిటములు వెరశి య.0-52ట్లు భూమి
DHr Value Rs.6,00,000/-
Amin. Value Rs.7,80,000/-
JDr Value not given.
NB:-15-03-2014వ తేదీ రంగాపురం పి.ఎ.సి.యస్.పేర బర్రే చింతామణి వగైరాలు వ్రాయించి యిచ్చిన తనఖాకు లోబడి వేలం వేయబడును.

(K.RAJESWARA SASTRY)
Amalapuram Advocate for DHr
Dt.25-08-2025 Amalapuram,9573518029

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
45వ వార్షికోత్సవ
ప్రత్యేక అనుబంధం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆగస్టు 2025
12 పేజీలు
2
Advt.feature



1981లో ప్రజాశక్తి ప్రారంభోత్సవ సంచికను పరిశీలిస్తున్న ఇఎంఎస్ నంబూద్రిపాద్, పక్కనే పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజల శక్తిగా...

నాలుగున్నర దశాబ్దాలు

ప్రజాశక్తి దిపపత్రిక నాలుగున్నర దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవ ఘట్టంలో అడుగెట్టింది. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / నిలిచి గెలిచిన తీరులు ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. 1942లో ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా మారింది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభయ్యవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింప చేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు వరవడి, భావాలకు వరిపిడి అయింది.1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో విజయవాడలోని ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. నిజాం నవాబు కూడా హైదరాబాద్ సంస్థానంలో నిషేధించాడు. నూతన స్వాతంత్రం, రాష్ట్రాల ఏర్పాటు, ఎన్నికలు తదితర పరిణామాల మధ్య మళ్లీ 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారి విశాలాంధ్ర పేరుతో పున:ప్రారంభమైంది. రాజకీయ సిద్ధాంత కారణాల వల్ల మధ్యలో కొంతకాలం జనశక్తిగా వెలువడింది. మళ్లీ ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది.

4లో..

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

సిల్వర్ జూబ్లీ సందర్భంగా పుస్తకావిష్కరణ

పిల్లలు ఆడుకుంటున్నప్పుడు మనం వారి ఆకాంక్షలను గమనిస్తూ వుండాలి. వాటి వెనక వున్న వారి ఆకాంక్షలు అర్థం చేసుకుంటూ వుండాలి. వాటికి మనం చేయూతనిస్తే...ఆ పిల్లలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తయారవుతారు.

- గిజూభాయి, ప్రసిద్ధ విద్యావేత్త.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Bharat Ratna Sir Mokshagundam Visvesvaraya (15 September 1860 – 14 April 1962)
ప్రజా సమస్యలే తన ఎజెండాగా ఉద్యోగ, కార్మిక, కర్షక హక్కుల పోరాటమే తమ ధ్యేయంగా నిరంతరం అక్షరాయుధంతో పోరాడుతున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
సిహెచ్.ఎన్.వి.కృష్ణారెడ్డి, ఇ.ఇ., ఆర్.డబ్ల్యు.ఎస్. డివిజన్, అమలాపురం
పి.రవీంద్రబాబు, డి.వై.ఇ.ఇ., ఆర్.డబ్ల్యు.ఎస్. సబ్‌డివిజన్, పి.గన్నవరం
శ్రీమతి జి.జయశ్రీ, ఎ.ఇ.ఇ. - ఆర్.డబ్ల్యు.ఎస్. సెక్షన్, మామిడికుదురు, అంబాజీపేట మండలాలు
మరియు సిబ్బంది

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ప్రజా సమస్యలపై అక్షర సమరం సాగిస్తూ... ప్రజల పక్షంగా నిలుస్తున్న ప్రజాశక్తికి, సిబ్బందికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
అంగన్‌వాడీల మండల సంఘం
ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
యు.సుశీల, అంగన్‌వాడీల మండల అధ్యక్షులు, ఆలమూరు మండలం
జి.ధనలక్ష్మి, సెక్టార్ లీడర్, ఆలమూరు
సిహెచ్.వెంకటలక్ష్మి, సెక్టార్ లీడర్, నర్శిపూడి
కె.మెర్సి ఫ్లోరెన్స్, సెక్టార్ లీడర్, చెముడులంక

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై అక్షర సమరం సాగిస్తూ... ప్రజల పక్షంగా నిలుస్తున్న ప్రజాశక్తికి, సిబ్బందికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
STU ఆలమూరు మండల శాఖ
సలాది శ్రీనివాస్, అధ్యక్షులు
వి.ఎన్.వి.దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి
జి.ఎస్.చక్రవర్తి, రాష్ట్ర కౌన్సిలర్
ఎం.రాజగోపాల్, రాష్ట్ర సీనియర్ నాయకులు
ఎం.దాసు, ఆర్థిక కార్యదర్శి

రూ.2 కోట్లతో పలు అభివృద్ధి పనులు

అంబాజీపేట మండల పరిధిలో అన్ని గ్రామాల్లో గడిచిన నాలుగేళ్లలో రెండు కోట్ల రూపాయాలతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చాం. తాగునీరు, పారిశుధ్యం, సిసి, బిటి రోడ్లు, డ్రెయినేజీలు వంటి పనులు చేపట్టాం. అధ్వాన్నంగా ఉన్న రోడ్ల నిర్మాణాలు చేపట్టి రవాణాను సుగమం చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. అలాగే అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. రానున్న కాలంలో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తాం. దీని ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు భాగస్వామ్యం కూడా చాలా అవసరం.

-దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపిపి, అంబాజీపేట

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ICDS ప్రాజెక్టు కొత్తపేట
ఆత్రేయపురం మరియు ర్యాలి సెక్టార్లు
ఆత్రేయపురం మండలం
DEPT OF WOMEN DEVELOPMENT & CHILD WELFARE
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం సాగిస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రగతిపథంలో చింతలూరు గ్రామపంచాయతి
ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' గా నిలుస్తూ... అక్షరమే ఆయుధంగా మలుస్తూ... ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
మోరంపూడి శ్రీనివాస్, ఉపసర్పంచ్
ఎమ్.వీరన్న చౌదరి, కార్యదర్శి
శ్రీ & శ్రీమతి మార్గాని కరుణ ఏసు, సర్పంచ్, చింతలూరు
వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది మరియు పంచాయతి సిబ్బంది

అందరి సహకారంతో ఆరోగ్యవంతమైన సమాజం

ప్రజాశక్తి-మామిడికుదురు

పర్యావరణ పరిరక్షణ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతోనే ఇది సాధ్యం. ప్రస్తుతం వర్షాకాలం కావడంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. దీంతో పంచాయతీల ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఇంటింటా చెత్త సేకరిస్తున్నాం. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. మండలం అభివృద్ధి పథంలో నడవాలంటే అన్ని గ్రామాల ప్రజల సహకారం అవసరం. అధికార యంత్రాంగం విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజా ప్రతినిధులకు పూర్తి సహకారం అందించాలి. ప్రజా ప్రతినిధులు దూర దృష్టితో మెలుగుతూ వారి పరిధిలో గ్రామ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి. మండల అధికారులుగా మా సహకారం, పర్యవేక్షణ ఎప్పుడూ ఉంటుంది.

- భవాని, ఎంపిడిఓ, మామిడికుదురు మండలం

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల మహిళా సమాఖ్య
ఆలమూరు మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ప్రముఖ అభ్యుదయ తెలుగు దినపత్రిక ప్రజాశక్తి ప్రగతి బాటన సాగాలని కోరుకుంటూ... ప్రజాశక్తి దినపత్రికకు, సిబ్బందికి, పాఠకులకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
వి.ఎన్.సత్తిబాబు, ఎ.పి.యం. ఆలమూరు మండలం
శ్రీమతి కొత్తపల్లి ధనలక్ష్మి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు
దాకారపు నిర్మలారాణి, సెక్రటరీ
యర్రంశెట్టి చంద్రకళ, కోశాధికారి
వి.ఓ.ఎ.లు మరియు మహిళా సంఘాల సభ్యులు
బి.ఎస్.రవి కిరణ్, సి.సి.,
ఎం.నవీన్‌కుమార్, అకౌంటెంట్

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజాపరిషత్ కార్యాలయము
ఆలమూరు మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తికి, సిబ్బందికి శుభాకాంక్షలు...
తోరాటి లక్ష్మణరావు, ఎంపిపి
ఎ.రాజు, ఎంపిడిఓ
కె.వి.ఎస్.కుమారి, సబ్ రిజిష్టర్, ఆలమూరు
ఎం.వి.మెహర్ ప్రకాష్, పరిపాలనాధికారి
డా॥ జి.భానుప్రసాదరావు, వెటర్నరీ వి.ఎ.ఎస్, పినికేరు
డా॥ డి.వినోద్‌కుమార్, వెటర్నరీ వి.ఎ.ఎస్., జొన్నాడ

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల మహిళా సమాఖ్య
వెలుగు కార్యాలయం
కపిలేశ్వరపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
కలమే ఆయుధంగా ప్రజల సమస్యలను వెలికితీసి... ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా ఉంటున్న ప్రజాశక్తి మరింత ముందుకు వెళ్లాలని కోరుతూ... 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీమతి కె.కృష్ణ కుమారి, ఎ.పి.యం.
సి.సి.లు, అకౌంటెంట్, వి.ఓ.ఎ.లు మరియు మహిళా సంఘం సభ్యులు

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు

ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ, ఎంపీ హరీష్‌మాథూర్ సహకారంతో ప్రణాళిక ప్రకారం ఇసుకపూడి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం. ఇటీవలే గ్రామంలో ఎంఎల్‌ఎ సహకారంతో రూ.1.25 కోటతో 1.7 కిలోమీటర్ల మేర సిసి, బిటి రోడ్లను నిర్మించాం. గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. పార్టీలకతీతంగా సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజారంజక పాలనను అందించేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారం చాలా అవసరం. వారి అండతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాం.

- తరపట్ల మోహన్‌సింగ్ బాబూరావు, సర్పంచ్, ఇసుకపూడి

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా కొమరాడ,పెదపట్నం

పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశాలతో పైలట్ ప్రాజెక్టుగా కొమరాడ, పెదపట్నం గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం. దశల వారీగా కిరాణా, హోటల్స్, తోపుడు బండ్లు తదితర చిరువ్యాపారులకు, ప్రజలకు ప్లాస్టిక్ వాడకం అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నాం. దశలవారీగా ప్లాస్టిక్ జీరో రహిత గ్రామాలుగా వీటిని తయారు చేస్తాం. ప్రతి రోజూ ఇంటింటా చెత్త సేకరిస్తున్నాం. పరిసరాల పరిశుభ్రతకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. స్వచ్ఛంధ్ర- స్వర్ణాంధ్ర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం.

- అడబాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఒ, మామిడికుదురు

చల్లని తల్లి చింతలూరు నూకాంబిక

ప్రజాశక్తి - ఆలమూరు

వీర్రాజు చౌదరి
ఆలయ ఇఒ

తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా వెలుగొందుతూ, చల్లని తల్లి, చంటి బిడ్డలకు నిత్య రక్షణ ఇచ్చే అమృతవల్లిగా పేరుగాంచింది డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిలా ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో శ్రీ నూకాంబిక అమ్మవారు. ఈ ఆలయానికి సుమారు రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. అమ్మవారి విగ్రహాన్ని అరటినార ఊయలతో ఊపిన తరువాత తన మూల విగ్రహం ఎక్కడ స్థిరంగా పడుతుందో ఆ స్థలంలో విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ఆలయ నిర్మాణం జరిగినట్లు కథ ఇక్కడ వాడుకలో ఉంది. ఇందుకు పిఠాపురం రాజా ఆర్థిక సాయంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పూర్వీకులు చెబుతుంటారు. ఈ గ్రామానికి చింతలూరు వంశీకులు గ్రామ కరణం పనిచేశారు. దీంతో గ్రామానికి చింతలూరుగా పేరొచ్చిందని చెబుతుంటారు. అందుకే అమ్మ వారు చింతలూరు వంశపు వారి ఆడపడుచుగా కూడా ప్రాచు ర్యం పొందింది. ప్రతి ఏటా పాల్గుణ మాసం శు ద్ధ విదియ మధ్యాహ్నం అమ్మ వారి బుట్ట గరగ ఎత్తు మహో త్సవంతో జాతర ప్రారంభమవు తుంది. అక్కడ నుంచి 15 రోజులు పాటు పరిసర గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహి స్తారు. పౌర్ణమి తిథి రాత్రి నుంచి మోదుగ పూలతో అలంకరించి గరగకు కొత్త పూల సంబరం, పాత పూల సంబరాలను రోజు విడిచి రోజు నిర్వహిస్తారు. తొలుత చింత లూరు పూర్ణ చంద్ర ప్రభాకర్రావు నివాసంలో మోదుగపూలు గరగను తీసుకొస్తారు. అమ్మవారి ప్రధాన జాతర నాటి రాత్రి ప్రథమ మొక్కుబడిని అదే వంస్థలైన చింతలూరు వెంకట నీలాచలం నివాసంలో జరుగుతుంది. బాలారిష్టాలు నివారణకు చంటి పిల్లలతో ఆముదపు కాగడాలు, వార కళ్లు పోయుట, తుళ్లు బిళ్ల తీయించడం వంటివి చేసేవారు. ఆలయ పర్యవేక్షణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చాక వాటిని నిషేధిం చారు. ఈ తిరునాళ్లకు వివిధ ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారు వస్తుంటారు. జాతర అనంతరం ఉగాది రోజు పచ్చడి చేసు కోవడం, బొంత అరటి పళ్ళను పట్టుకెళ్లడం ఆచారంగా వస్తుంది. జాతర అనంతరం నెల రోజులపాటు జరిగే తీర్థ మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ సమన్వయంతో నిర్వహిస్తారని ఆలయ కార్య నిర్వహక కార్యదర్శి ఉండవల్లి వీర్రాజు చౌదరి, మాజీ ఆలయ ధర్మ కర్తల మండలి చైర్మన్ వైట్ల శేషుబాబు, గ్రామ పెద్దలు వివరించారు.

అందరి సమన్వయం తోనే అభివృద్ధి

అందరి సమన్వయంతోనే అభివద్ధి సాధ్యమని, మండలం అభివృద్ధి పథంలో నడవాలంటే దాని పరిధిలో ఉండే అన్ని గ్రామాలు సుబిక్షంగా ఉండాలి. గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రజాపతినిధులు, మండల స్థాయి ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి. నిరంతర ప్రక్రియగా అధికార యంత్రాంగం విధులను సక్రమముగా నిర్వర్తి స్తూ ప్రజాప్రతినిధులకు పూర్తి సహకారం అందించాలన్నారు అలాగే ప్రజాపతినిధుల దూర దష్టితో మెలుగుతూ వారి పరిధిలో గ్రామాల అభివద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు మండల అధికారులుగా మా సహకారం పర్యవేక్షణ ఎప్పుడూ ఉంటుందన్నారు ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబల అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతకి అందరూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు

- కారుపల్లి వెంకటేశ్వరరావు. పరిపాలనాధికారి, మామిడికుదురు



ప్రజల శక్తిగా నాలుగున్నర దశాబ్దాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నలభై అయిదేళ్ల కాలంలో అంతర్జాతీయంగానూ, దేశంలోనూ లౌకిక ప్రగతిశీల శక్తులు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశాయి. అనేక ఎదురు దెబ్బలూ తగిలాయి. 1981 అఖిలపక్ష ఉద్యమం, 1982లో సిపిఎం అఖిల భారత మహాసభల మహా సమీకరణ తర్వాత 83 ఎన్నికల్లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారు. 1984లో సానుభూతి పవనాలతో రాజీవ్ గాంధీ గద్దెనెక్కారు. 1990లలో సోషలిస్టు శిబిరంలో కల్లోలం చెలరేగి చివరకు 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైంది. దేశంలో సరికొత్త ఆర్థిక విధానాలు, వాటిని వెంటనంటి రాజకీయాలలో మితవాద, మతవాద దాడి మొదలైనాయి. చివరకు 1998లో బిజెపి అధికారం చేపట్టింది. రాష్ట్రంలో తెలుగుదేశం దానితో జత కట్టి మరోసారి అధికారంలోకి వచ్చి ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేయడంలో ప్రథమ పీఠిన నిలిచింది. ఆ సమయంలో సాగిన విద్యుచ్ఛక్తి ఉద్యమానికి ప్రజాశక్తి ప్రాణవాయువులా సేవ చేసింది. 2004లో వై.ఎస్ ప్రభుత్వం వచ్చాక భూపోరాటం వంటివి జరిగాయి. తెలంగాణ ఏర్పాటుకు ఉద్యమంతో 2014 ఎన్నికల తర్వాత రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఎ.పి లో టిడిపి, వైసిపి పాలన మళ్లీ ఇప్పుడు టిడిపి కూటమి పాలన సాగుతున్నది. కేంద్రంలో బిజెపి ఆధిక్యత కోల్పోయినా ఈ పార్టీల మద్దతుతో మూడోసారి వచ్చిన మోడీ ప్రభుత్వం కరుడుగట్టిన మతతత్వం కార్పొరేట్ తత్వం సామ్రాజ్యవాద అనుకూలతల కలయికగా సాగుతున్నది. రాజకీయ పరిస్థితులు ఎన్ని విధాలుగా మారి ఎన్ని సవాళ్లు వచ్చినా ఈ దశలన్నిటా ప్రజాశక్తి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేదికగా నిలిచింది. తీవ్రమైన కరోనా తాకిడితో సహా చాలా సమస్యలను అధిగమించింది.

మోటూరు విలక్షణ పాత్ర

ఎం.హెచ్ గా సుపరిచితులైన మోటూరు హనుమంతరావు ఒక నిస్వార్థ ప్రజా నాయకుడు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత. సమర్థుడైన సంపాదకుడుగా, శక్తివంతమైన రచయితగా, ఉర్రూతలూపే ఉపన్యాసకుడుగా బహుముఖ ప్రజ్ఞాశాలి. సమిష్టి తత్వాన్ని అమలు జరిపిన క్రమశిక్షణా శీలి. అవగాహనలో అనుభవంలో ఆరితేరినా తరాల అంతరం లేకుండా అందరితో ఆప్యాయంగా అభిమానంగా మెలిగిన అనురాగమూర్తి. సహచరులనూ, కార్యకర్తలనూ సామాన్య ప్రజలనూ సదా ఆదరిస్తూ సార్థక జీవితం గడిపిన సంయమనశీలి. రాజకీయ వ్యక్తిగత హుందాతనానికి అర్థం చెప్పిన సంస్కారి. ఆటుపోట్లకు అవరోధాలకు తలవంచని ధీశాలి. తెలుగునాట ఎందరో రాజకీయ నేతలూ, పాత్రికేయ ప్రముఖులూ ప్రసిద్ధులూ వున్నా ఇన్ని ప్రత్యేకతల కలబోత గనకే ఎం.హెచ్ అందరి గౌరవం పొందగలిగారు. ప్రగతిశీల కళాసాహిత్య ఉద్యమాలపై ఆయనది ప్రత్యేక ముద్ర. 2001లో ఆయన కన్నుమూత తర్వాత గడచిన దాదాపు పాతికేళ్ల కాలంలో ఈ కృషి కొనసాగుతున్నది. అంకితభావంగల నాయకత్వం సంపాదకులు, పాత్రికేయులు, కార్మికులు, ఉద్యోగ సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు, పత్రిక శ్రేయోభిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి. ఆయన స్మారకార్థం అవార్డును నెలకొల్పి అన్ని పత్రికల నుంచి అర్థవంతమైన కథనాలు ఆహ్వానించి కమిటీ ద్వారా ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం కరోనా సమయంలో తప్ప క్రమం తప్పకుండా జరగడం అభినందనీయం. 1945 నుంచి ఆఖరి శ్వాస వరకూ అన్ని దశల్లో ప్రజాశక్తితో లీనమై ప్రజాశక్తిమంతుడు అనిపించుకున్న వి.ఆర్.బొమ్మారెడ్డి పత్రికా ప్రపంచంలో పితామహుల వంటి వారు. ఆయన ఆఖరి కోరిక మేరకు ప్రజాశక్తి పాత్రికేయుల కథనాలను బట్టి ఎంపిక చేసి అంతర్గత అవార్డు అందజేయడం జరుగుతున్నది. ఈ పెద్దలతో పాటు ఉద్యమ పత్రికల కోసం వివిధ దశల్లో ఎనలేని కృషి చేసిన డి.వి.సుబ్బారావు, నాగులపల్లి కోటేశ్వరరావు, ఎల్.జోగారావు, తుమ్మల వెంకట సుబ్బయ్య, ఎ.కె.ఆర్.బి.కోటేశ్వరరావు, గోళ్ల రాధాకృష్ణ మూర్తి తదితర అమరజీవులను కూడా గుర్తు చేసుకుందాం.

ఈ నలభై అయిదేళ్లలో మీడియా ముఖచిత్రం ఎంతగానో మారింది. ఆధిపత్య శక్తులకు అంగీకార సృష్టి నేటి ప్రపంచాధిపత్య వ్యూహంలో ప్రధానాంశం. ఇందులో పెద్ద పాత్ర మీడియాది. అందుకే ప్రజానుకూల శక్తులు ప్రత్యామ్నాయ మీడియా కోసం నిరతం కృషి చేస్తున్నారు. అమెరికా వంటి చోట్ల కూడా ప్రత్యామ్నాయ భావజాల కృషి ఉధృతమవుతున్నది. తెలుగు మీడియా ముఖ్యులలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రగతిశీల భావాల ప్రేరణ లేనివారు చాలా తక్కువ. ఇప్పుడు భారతీయ మీడియాలో ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ సోషల్ మీడియాలోనూ కార్పొరేట్ శాసనం ప్రబలిపోయింది. ఆంక్షల అంకుశాలు, నిరంకుశ పాలకుల శాసనాలు మీడియాను వేటాడుతుంటే ఆ విలువలు వెలవెలబోతున్నాయి. మరీ ముఖ్యంగా తెలుగునాట ప్రధాన పత్రికలు, ఛానళ్లు రెండు ప్రాంతీయ పాలక పార్టీల మధ్య విభజింపబడి వివాదాలలో మునిగితేలుతున్నాయి.

అంతర్జాతీయంగా అమెరికా ఆధిపత్యాన్ని ప్రతిఘటించడమూ వుండదు. రైతాంగ ఆందోళన, మితవాద విజృంభణ, లాటిన్ అమెరికా పరిణామాలు ఏదైనాసరే వీటికి అవసరం లేని పని, మోడీ మన్ కీ బాత్ వాటికి వేద వాక్యం. వ్యూస్ కోసం రేటింగుల కోసం వాస్తవాలతో నిమిత్తం లేని కథనాలు వండి వారుస్తుంటాయి. ఎ.పి లోనే చూస్తే కార్పొరేట్లకు భూపందేరాల భాగోతాలు విశాఖ ఉక్కుతో సహా ప్రైవేటీకరణ పోకడలు వీటికి సమస్యలే కాదు. ఈ సోషల్ మీడియా యుగంలో ఇందుకు సంబంధించిన విస్తారమైన సమాచారం ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక మేధావులు, పాత్రికేయులు, రచయితలు తవ్వి తీస్తున్నా దాదాపు కనిపించదు. తాము బలపర్చే పక్షాల్ని తలకెత్తుకోడం, అవతలి పక్షంపై దాడి చేయడం అవసరమైతే అందుకు అవాస్తవాలూ అతిశయోక్తులైనా ప్రధానంగా ప్రచారంలో పెట్టడం నిత్యకృత్యమైంది. ఒకరు అధికారంలో వుంటే మరో వైపు మీడియాపై దాడి చేయడం పరిపాటిగా మారింది. ఇతర వాణిజ్య పోకడలు, సంచలనాలు, సెలబ్రిటీ ముచ్చట్లు సరేసరి. ప్రజాశక్తి వీటికి అతీతంగా ప్రజల ప్రయోజనాలే పరమావధిగా 'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రస్థానం సాగిస్తున్నది.

ప్రత్యామ్నాయ మార్గంలో...

ఒకప్పుడు మిగిలిన వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి ప్రజల (మెయిన్) స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా మారాయి. విశ్వసనీయత, స్వతంత్రత, నిష్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాపత్రికలే. అందుకే ప్రజలు వాటిని గౌరవిస్తారు. అయితే రానురాను పాలక వర్గాల ప్రతీప శక్తుల సవాళు తీవ్రమవుతాయి. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు ఎప్పుడూ సింహస్వప్నమే. అందుకే మోడీ అధికారంలోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమై పోతున్నది. సుప్రీంకోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. సభకు విచ్చేసిన ప్రబీర్ పురకాయస్త వంటివారు ఈ పోరాటానికి ప్రత్యక్ష ఉదాహరణలు. ఇలాంటి జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగున్నర దశాబ్దాలు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక మరింత విశ్వాసమిస్తుంది. చారిత్రాత్మక ఢిల్లీ రైతు ఉద్యమం, ఇటీవలి ఎన్నికలలో లౌకిక శక్తుల బలం పెరగడం, కేంద్రంలో మోడీ దూకుడుకు ప్రజలు పగ్గాలు వేయడం ప్రజాశక్తి వంటి పత్రికల కృషికి ఉత్సాహమిచ్చే పరిణామం. కర్ణాటకలో సిద్దరామయ్య ప్రభుత్వం ఏరో స్పేస్ కోసం భూసేకరణ నిలిపేయడం గానీ, ఎ.పి లో అదానీ సంస్థలు రెంటినీ విరమించుకోవడం గానీ ప్రజా విజయాలే. కానీ ఇంకా జరగవలసిన పోరాటం మరెంతో వుందని గుర్తించాలి. మోటూరు వంటి యోధుల జీవితాలు, కృషి అందుకు ఆదర్శంగా నిలుస్తాయి. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ ఆ దిశగా అడుగులు వేద్దాం.

ముంచుతున్న నదీకోత

- వైనతేయలో కలసిపోతున్న గ్రామాలు
- రక్షణ చర్యలు చేపడితేనే సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

పి.గన్నవరం నియోజవర్గం వైనతేయ, వశిష్ట, గౌతమి నదీపాయల వెంబడి విస్తరించి ఉంది. ప్రతీ ఏటా వరదల సమయంలో వందలాది ఎకరాల సారవంతమైన సాగు భూములు, నివాస ప్రాంతాలు నదీలో కలిసిపోతున్నాయి. ఈ భూముల పరిరక్షణకు రాతి కట్టడం (రివిట్ మెంట్) గ్రోయన్లు నిర్మాణంపై పాలకులు దృష్టి సారించకపోవడంతో ప్రతి ఏటా నదీ కోత మరింతగా శృతి మించుతుంది. వరద ఉధృతి కారణంగా నదీ పాతం ఉండడం సహజమే అయినా, మానవ తప్పిదాల కారణంగా కోత పరిణామం మరింత ఎక్కువగా ఉంటుంది. 1983 మద్రాసు కన్వర్జన్సీ యాక్ట్ ప్రకారం గోదావరికి, ఏటిగట్టుకు మధ్యలో ఉన్న భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టకూడదు. కాని ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావట్లేదు. ఫలితంగా మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఫలితంగా గోదావరి వడి పెరిగి నది ప్రవాహ దిశను మార్చుకుంటుంది. ఈ క్రమంలో విలువైన భూములు కొట్టుకుపోతున్నాయి. నదీ తీరాన్ని ఆనుకుని ఆక్వా చెరువులు అక్రమ తవ్వకాలతో సమస్య మరింత తీవ్ర రూపం దాల్చుతోంది.

ఈ గ్రామాల్లో నదీ కోత తీవ్రం

వైనతేయ గోదావరి నదీ తీరంలోని కుడివైపున పెదపట్నం, అప్పనపల్లి, పెదపట్నం లంక, బి.దొడ్డవరం, పాశర్లపూడి, పాశర్లపూడిలంక, ఆదుర్రు గోగన్నమఠం గ్రామాలలో కోత ప్రభావం అధికంగా ఉంది ఇటీవల వచ్చిన వరదలతో పాటు రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు కోసం నదికి అడ్డంగా వేసిన ఇసుక రహదారి ఏర్పాటుతో పాశర్లపూడిలంక పల్లవ పాలెం, బి.దొడ్డవరం లలో కోత మరింతగా శృతిమించి నివాస గహాలను సమీపిస్తుంది. దీంతో ఆ ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా రాజకీయ నాయకులు రావడం, ఈ సమస్యపై హామీ ఇవ్వడం తప్ప చర్యలు శూన్యం. వాకలగరువులో అగ్నికుల క్షత్రియపేట గత ఎనిమిది ఏళ్ల నుంచి వరదలకు కుచించుకుపోతోంది. నివాస గృహాలు నదీ గర్భంలో విలీనం కాకుండా రక్షణ పనులకు వెంటనే కార్యాచరణ చేపట్టాలని తీరప్రాంత ప్రజలు మొరపెట్టుకున్నారు

ఉపాధి నిధులు ఎంపిటిసిలకు కేటాయించాలి

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు నేరుగా పంచాయతీలకు కాకుండా మండల పరిషత్ ద్వారా ఎంపిటిసిలకు కేటాయించాలి. మండలానికి సహజ వనరులు లేకపోవడంతో ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. అవసరమైన చోట్ల రోడ్లు, డ్రెయినేజీలు, పారిశుధ్యం వంటి పనులు నిర్వహించేందుకు ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు నేరుగా ఎంపిటిసిలకు కేటాయించాలి. అప్పుడే గ్రామాలను అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. కూటమి శ్రేణులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలి.

- కుసుమ వనజకుమారిశ్రీధర్, ఎంపిపి, మామిడికుదురు

అందరి సహకారంతో అభివృద్ధి

ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్ల నిర్వహణ తదితర సౌకర్యాల కల్పనకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుంది. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రలో భాగంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాం. పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను చేపడుతున్నాం. దీనికి ప్రజల సహకారం కూడా చాలా అవసరం. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకి ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలి. మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. వికలాంగ పింఛన్లపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటాం.

- ఎవిఎల్.నరసింహం, ఎంపిడిఒ, అంబాజీపేట

వార్తలను కంపోజ్ చేస్తున్న బొమ్మారెడ్డి తదితరులు(ఫైల్ ఫోటో)

ప్రగతికి అవకాశాలెన్నో..

ప్రజాశక్తి -మామిడికుదురు

ఒకవైపు బంగాళాఖాతం, మూడు వైపులా వశిష్ఠ,వైనతేయ, గౌతమి గోదావరి నదీ పాయలు... గలగల పారే సెలయేళ్లు....మధ్య పచ్చని తివాచీ పరిచినట్లు ఉండే వరి చేలు.. తలలూపుతూ స్వాగతం పలికే కొబ్బరి చెట్లు... పెద్దగా పారిశ్రామిక

- పాలకుల దూర దృష్టే కీలకం
- ఉద్యోగ ఉపాధికి వెన్నుదన్నుకు అవకాశాలు

ప్రగతి లేకుండా ఆదాయం కల్పించే సహజ వనరులు పుష్కలం... చమురు సహజ వాయువుల నిక్షపాల గని.. ఎటు చూసినా కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగించే శ్రమజీవుల జీవన సౌందర్యం... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకే సొంతం. రాష్ట్రాన్ని సైతం రాజకీయంగా... ఆర్థికంగా శాసించే స్థాయిలో ఉన్న జిల్లా... పాలకులు దృష్టిసారిస్తేనే ఈ కల నెరవేనుంది.

వరి, కొబ్బరి తరగని సిరులు

జిల్లా నుంచి ప్రతి ఏటా వివిధ రాష్ట్రాలకు రూ.2వేల కోట్ల విలువైన కొబ్బరి ఉత్పత్తులు ఎగుమతి అవుతుంటాయి. అంతేకాకుండా వీటి అనుబంధ ఉత్పత్తులైన పీచు, ఎండు గడ్డి, నార తదితర ఉత్పత్తుల ద్వారా రూ.వేయి కోట్ల లావాదేవీలు సాగుతుంటాయి. ఇక్కడ అరటికి కూడా మంచి గిరాకీ ఉంది. ఏటా రూ.200 కోట్ల వరకు ఇక్కడ నుంచి అరటి పండ్లు, కాయలు ఎగుమతులు జరుగుతున్నాయి ఇవి కాకుండా కూరగాయలు, పండ్ల తోటలు ఎక్కువగా విస్తరించి ఉన్నాయి. కొబ్బరి, వరి, అరటి ఉప ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమల స్థాపనపై దష్టి సారిస్తే ఎందరో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించొచ్చు.

చమురు సహజవాయు లు అపారం

జిల్లాలో చమురు సంస్థలు కార్యకలాపాలతో ఏటా రూ.వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. ఏటా ఈ ప్రాంతం నుంచి ఒఎన్‌జిసి, గెయిల్, రిలయన్స్, గుజరాత్ పెట్రోలియం సంస్థలు ఏటా సగటున రూ.రెండు వేల కోట్ల లాభాలను ఆర్జిసున్నాయి. ఈ సంస్థలు చెల్లించే సిఎస్ఆర్ ఫండ్‌తో స్థానిక ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. సిఎస్ఆర్ నిధుల కోసం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకొచ్చి అభివృద్ధి చేయాలి. గ్యాస్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనివ్వాలి. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే అవకాశం ఉంది.

మత్స్య సంపద అపారం..

జిల్లాలో 161 కిలో మీటర్ల మేర సుదీర్ఘ సాగర తీరం కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు వరం. సుమారు నాలుగు లక్షల మంది సముద్ర మత్య ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కోనసీమ జిల్లాలో 297 కిలోమీటర్ల పొడవునా గోదావరి పరివాహక ప్రాంతం తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాలకు వరం. మూడు జిల్లాలలో 1.05 లక్షల మంది 30 వేల హెక్టార్లలో ఆక్వా సాగు చేస్తున్నారు. ప్రతి ఏటా రూ.5 వేల కోట్ల వ్యాపారం ఇక్కడ జరుగుతుంది. న్నులకొద్దీ మత్స్య సంపద నిల్వలకు శీతల గిడ్డంగులు పెంచాలి. నిర్దేశిత ఆక్వా జోనులలో సాగు జరిగేలా చూడాలి అంతర్వేదిలో మినీ షిప్పింగ్ హార్బర్, ఉప్పాడ కొత్తపల్లి షిప్పింగ్ హార్బర్ల స్థాయి పెంచాలి.

విస్తరించిన విద్యారంగం..

జిల్లా వ్యాప్తంగా విద్యారంగం విస్తరించింది. పలు ఇంజినీరింగ్ కళాశాలలు, బిఇడి, నర్సింగ్ శిక్షణ వైద్య కళాశాల విస్తరించాయి. ఆయా విద్యా సంస్థల ద్వారా ప్రాంగణ నియామకాలు జరిపి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు. ఇతర ప్రాంతాల విద్యార్థులు కూడా ఇక్కడికి వచ్చి విద్యనభ్యసిస్తున్నారు. అంతేకాకుండా చేనేత, ఇసుక, ఇటుక ఎగుమతులకు డిమాండ్ పెరగడమే కాకుండా ఉపాధి కల్పిస్తున్నారు. వాటిని మరింతగా ప్రోత్సహించి విస్తరించాలి. జిల్లాకు రైల్వే రవాణా అందుబాటులోకి వస్తే మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. భూగర్భ జలాలు కలుషితం కావడంతో సారవంతమైన నదీతీర సాగు భూములు నిరుపయోగంగా మారుతున్నాయి. నదీ తార లంక గ్రామాలకు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందిస్తే అంతర పంటల పండించి ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించొచ్చు.



కార్పొరేట్‌కు ఆర్టోస్ చెక్

కార్పొరేట్ కూల్ డ్రింక్‌ల పోటీని తట్టుకుంటూ రాజుగారి కలర్స్ కాయగా పేదల ఆదరణ చూరగొంది ఆర్టోస్. బహుళజాతి సంస్థల కూల్ డ్రింక్‌లకు తీసిపోని విధంగా వాటి కంటే తక్కువ ధరకే మార్కెట్లో దొరుకుతోంది. ఇది రాష్ట్రంలోనే మొట్టమొదటి సాఫ్ట్ డ్రింక్‌గా పేరుపొందింది. ఎన్నెన్నో బ్రాండ్‌ల కూల్‌డ్రింకులు ఉన్నప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న డ్రింక్ ఆర్టోస్.

- పేదోడి కూల్ డ్రింక్‌గా ఆదరణ
- నూతన ప్లేవర్లతో మార్కెట్‌లోకి..
- శతాబ్దానికి పైగా చరిత్ర దీని సొంతం

ప్రజాశక్తి - రామచంద్రపురం

గోలీసోడా నుంచి మొదలైన ఆర్టోస్ ప్రస్థానం నేడు విభిన్న రుచుల్లో విభిన్న రంగుల్లో సాఫ్ట్‌గా మార్కెట్‌లోకి దూసుకొచ్చింది. రామచంద్రపురానికి చెందిన అడ్డూరి రామచంద్రరాజు 1912లో కాకినాడ కలెక్టరేట్‌లో వథాగా పడి ఉన్న గోలీ సోడా మిషన్‌ను కొనుగోలు చేశారు. దానికి మరమ్మతులు చేయించేందుకు విడిభాగాలు ఎక్కడా దొరకకపోవడంతో ఇంగ్లాండ్ నుంచి రప్పించారు. పాడైన గోలీసోడా మిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు, మొదట్లో ఆ మిషన్‌తో గోలీ సోడాలను తయారు చేసి విక్రయించేవారు. ఆ గోలీ సోడాలోని గ్యాస్‌ను చూసి ప్రజలు భయపడేవారు. అందుకే అమ్మకాలు కూడా అంతంత మాత్రంగానే ఉండేవి. రామచంద్రరాజు సమీపంలోని వెల్ల గ్రామం నుంచి మంచి నీళ్లను రప్పించి ఈ సోడాను తయారు చేసేవారు. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో పట్టణంలో సేద తీరేందుకు వచ్చిన బ్రిటీష్ సైనికులకు ఈ సోడాలను సరఫరా చేసేవారు. ఆ సోడా తాగి సైనికులు దాహార్తిని తీర్చుకునేవారు. దీంతో ఈ సోడాకు అప్పటి నుంచి ప్రాచుర్యంలోకి వచ్చింది. 1930లో ఈ మిషన్‌కు సెమీ ఆటోమెటిక్ మిషనన్‌ను అమర్చి సోడా నాణ్యతను, ఉత్పత్తిని పెంచారు. 1955లో ఇంగ్లాండ్ నుంచి మరో యంత్రాన్ని రప్పించారు. అదే ఏడాది ఆర్టోస్ సోడాపై పేటెంట్ హక్కులను కూడా పొందారు. అప్పట్లో ఈ కంపెనీలో 30 మంది మాత్రమే పని చేసేవారు.

గోలీసోడా నుంచి సాఫ్ట్ డ్రింక్ గా...

గోలీసోడాగా ఉన్న ఆర్టోస్ రామచంద్రరాజు సోదరుడు జగన్నాథరాజు రాకతో సాఫ్ట్ డ్రింక్‌గా రూపాంతరం చెందింది. 1919లో మద్రాస్‌లో జగన్నాథరాజు చదువుకునే రోజుల్లో అక్కడ ఉన్న సెన్సెస్ డ్రింకును ఆయన ఎక్కువగా ఇష్టపడేవారు. అటువంటి డ్రింకును సొంతంగా తయారు చేయాలని నిర్ణయించుకున్నాడు. చదువు పూర్తయిన అనంతరం డ్రింక్ తయారీ పనిలో నిమగ్నమయ్యారు. దానిలో భాగంగా ముడి సరుకును లండన్, జర్మనీ దేశాల నుంచి సేకరించారు. అప్పుడు ఎఆర్ రాజు డ్రింక్ అనే పేరుతో సాఫ్ట్ డ్రింక్‌ను తయారు చేశారు. నీరు తప్ప మిగిలిన ముడి సరుకును విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. ద్రాక్ష, లెమన్, ఆరెంజ్, లెమన్, జింజర్ ఫ్లేవర్లలో ఈ డ్రింకు మార్కెట్లోకి వచ్చింది. దీంతో ఈ కూల్ డ్రింక్‌కు మార్కెట్ బాగా పెరిగింది. అప్పటినుంచే కలర్స్ కాయ, జింజిర్‌కాయ అని స్థానికుల్లో దీనికి గుర్తింపు వచ్చింది.

రెండో ప్రపంచ యుద్ధం కారణంగా 1944లో ముడిసరుకు ఆగిపోవడంతో డ్రింకుల ఉత్పత్తికి బ్రేకు పడింది. ఉత్పత్తి ఆపకూడదనే ఉద్దేశంతో మేనేజింగ్ డైరెక్టర్లు అడ్డూరి పద్మనాభరాజు, సత్యనారాయణ రోజూ పండ్ల రసాలు, బెల్లం, పంచదారతో సొంతంగా ఎసెన్స్ తయారుచేసి విజయవంతమయ్యారు. అప్పటి నుంచి జిల్లాలో ఆర్టోస్ హవా కొనసాగింది. సుమారు 300 మంది వరకు నేడు ఈ ప్లాంటులో పనిచేస్తున్నారు. వందకు పైగా డీలర్లను సంస్థ కలిగి ఉంది.

మూడు తరాల కృషి ఫలితమే ఆర్టోస్

మూడు తరాల కృషి ఫలితంగా నేడు ఆర్టోస్ డ్రింక్ బహుళజాతి సంస్థల డ్రింకులను తలదన్ని మార్కెట్లో దూసుకు పోతుంది. నాణ్యతలో రాజీ పడకుండా డ్రింకును తయారుచేస్తున్నాం. ఇతర డ్రింకుల ధరల కంటే తక్కువకే దీన్ని అందిస్తున్నాం.

- అడ్డూరి జగన్నాథ వర్మ

కుదిరితే పరుగెత్తు, లేకపోతే నడువు... అదీ చేతకాకపోతే పాకుతూ పో...
అంతేకానీ... కదలకుండా అలా ఒకేచోట ఉండిపోకు.. - శ్రీశ్రీ





ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పశు సంవర్ధక శాఖ ద్వార ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. పసు సంవర్ధక శాఖ, ఉపాది హామీ చట్టం నిధులతో గోకులాల కోసం 90 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. పశుగ్రాసాల సాగు కోసం నిధులు అందిస్తుంది. వరదల సమయంలో లంక ప్రాంతాలు, ముంపు ప్రాంతాల్లో పశువుల రక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. వరదల సమయంలో సిబ్బందిని రైతులకు అందుబాటులో ఉంచుతున్నాం. ఆయా సమయాల్లో ముంపు ప్రాంతాల్లో పర్యటించి ఎప్పటప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. సీజనల్ రోగాలు రాకుండా పశువులకు ఎప్పటకప్పుడు టీకాలు వేస్తున్నాం. పలివెలలో ఉన్న వైద్యశాల పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. నిధులు రాగానే ఆధునికీకరిస్తాం.

- డాక్టర్ సిహెచ్ వెంకటనారాయణ ,
అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, కొత్తపేట

గంగలకుర్రును ఆదర్శంగా తీర్చిదిద్దుతా...

జిల్లాలో అత్యంత ఆదర్శవంతమైన గ్రామంగా గంగలకుర్రునవు తీర్చిదిద్దుతా. ఆదర్శ పంచాయతీగా నిలబెట్టేందుకు కషి చేస్తాం. గ్రామ పెద్దలు, అధికారులు సమన్వయంతో పాలన సాగించడమే లక్ష్యం. ప్రజల మనోభావాలకు విలువనిస్తూ గ్రామంలో దీర్ఘకాలిక సమస్యలపై దష్టి సారిస్తా. గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టాం. ఎంపీ, ఎంఎల్ఏ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. అధికార యంత్రాంగం సూచనలు, సలహాలు పాటిస్తూ పాలన సాగిస్తాం.

- కాండ్రేగుల శ్రీనివాసరావు, సర్పంచ్, గంగలకుర్రు

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

తాను అధికారం చేపట్టిన నాటి నుంచి సమస్యలపైనే ప్రధానంగా దృష్టి సారించాను. పంచాయతీ నిధులతో రోడ్లను ఆధునికీకరించాం. డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచాము. పార్టీలకతీతంగా సమస్యలు పరిష్కారానికి ప్రజల అవసరాల కనుగుణంగా పని చేస్తున్నా. గ్రామంలో పూర్తిగా పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ తాగునీరు అందేలా చర్యలు చేపడుతున్నాం. పంచాయతీ నిధులను సక్రమంగా వినియోగిస్తున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం.

- దొంగ నాగేశ్వరరావు, సర్పంచ్, గంగలకుర్రు అగ్రహారం

జూమ్ మీటింగ్‌లతో సమయం ఆదా...

ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సమయం చాలా విలువైనది. దాన్ని సద్వినియోగం చేసుకోవడం చాలా ముఖ్యం. ఏవైనా అత్యవసర సమావేశాలను నిర్వహించాల్సిన సమయంలో సమయం అత్యంత కీలకం. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇటీవల జూమ్ సమావేశాలు తెరపైకి వచ్చాయి. ఈ ఆన్‌లైన్ సమావేశాల కారణంగా సమయం వృథాతో పాటూ ఎవరు ఎక్కడ ఉన్నా సమావేశంలో పాల్గొనే అవకాశం కలుగుతుంది. ఇందులో పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనరేట్‌నుంచి కూడా తమకు జూమ్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. ఈ కాన్ఫరెన్స్‌ల ద్వారా మన గ్రామ పరిధిలోనే కాకుండా ఇతర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో కూడా తెలుసుకోవచ్చు. అధికారుల సలహాలు, సూచనలు నేరుగా తీసుకోవచ్చు.కొన్ని సమస్యలకు పరిష్కారం కూడా సకాలంలో దొరికే అవకాశం ఉంది. ఇంతటి అవకాశాన్ని మనకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా అందజేసిన పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఉన్నతాదికారులకు కృతజ్ఞతలు.

- కె.సాయి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, మోదుకూరు

నర్సిపూడి సొసైటీ అభివృద్ధికి కృషి

నర్సిపూడి సొసైటీ అభివద్ధికి విశేష కృషి చేస్తున్నాం. ఈ సహకార సంఘానికి 2005లో నా తండ్రి రాయుడు శంఖు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. 2013లో జిల్లాలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లోనూ ఆయన ఘన విజయం సాధించారు. శిథిలమైన భవనాన్ని తొలగించి రూ.40 లక్షలతో అధునాతనంగా రెండు అంతస్తులతో నూతన భవనాన్ని నిర్మించారు. ఆయన అధ్యక్షులుగా ఉండగానే 2018లో అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో గ్రామస్తుల కోరిక మేరకు నేను అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి ఏడాది పాటు సేవలందించాను. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్తపేట ఎంఎల్ఏ బండారు సత్యానందరావు ఆకాంక్ష, ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి సొసైటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాను. గ్రామ ప్రజల కోరిక మేరకు రైతు సేవలో సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తా. ఇది నర్సిపూడి, నవాబుపేట గ్రామాలకు చెందిన ఈ సహకార సంఘం. 1,500 మంది సభ్యులతో లాభాలు దిశగా నడుస్తుంది. సుమారు రూ.ఐదు కోట్ల లావాదేవీలు సొసైటీ ద్వారా జరుగుతున్నాయి. ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైతులకు సేవలందిస్తున్నాం. అందుకే ఈ సొసైటీ లాభాల బాటలో పయనిస్తూ పలు సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తోంది. తన తండ్రి శంఖు 13 ఏళ్లపాటు ఈ సొసైటీ అభివృద్ధికి ఎనలేని కషి చేశారు. దీన్ని నేను కొనసాగిస్తాను. తనకు ఈ అవకాశం కల్పించిన కొత్తపేట ఎంఎల్ఏ బండారు సత్యానందరావుకు, నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు. త్వరలోనే ఈ సహకార సంఘంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి, లాకర్ల సదుపాయం కల్పించి, గోల్డ్ లోన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాను. త్రీ మెన్ కమిటీలో సభ్యులుగా నర్సిపూడికి చెందిన కండిబోట్ల బాలాజీ, నవాబుపేటకు చెందిన దడాల క్షేమాంతరాజు ఉన్నారు. అలాగే సహకార సంఘం సిఇఒ కొండలరావు, సిబ్బందితో కలసి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తాం.

- రాయుడు వెంకటస్వామి (బాబ్జి), సొసైటీ ఛైర్‌పర్సన్, నర్సిపూడి

ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి

మందేశ్వరస్వామి ఆలయ సహాయక కమిషనర్ సురేష్‌బాబు

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు సహకారంతో ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని మందేశ్వరస్వామి ఆలయ సహాయక కమిషనర్ దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు. అభివృద్ధికి సంబంధించి పలు విషయాలను ఆయన ప్రజాశక్తికి వివరించారు. గోవా గవర్నర్ పూసలపాటి అశోక్‌గజపతిరాజు ఈ ఆలయానికి ఫౌండర్ సభ్యులుగా ఉండటం అదృష్టమన్నారు. మందేశ్వర స్వామి ఆలయం ప్రత్యేక పుణ్యక్షేత్రమన్నారు. అటువంటి పేరున్న ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఉద్దేశ్యంతో ఆలయ వెనుక భాగంలో స్వామివారికి చెందిన 1.7 ఎకరాల భూమిలో తాత్కాలిక షెడ్లను తీసివేసి మల్టిపుల్ కాంప్లెక్స్ నిర్మించేందుకు నిర్ణయించామన్నారు. పురస్కారాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలకు ఇచ్చే ప్రత్యేక ఇచ్చే గ్రాండ్స్‌తో, శాసనసభ్యులు బండారు సత్యానందరావు సహకారంతో ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిల్లర్స్‌తో శాశ్వతంగా బిల్డింగ్ నిర్మించుకుని కింద భాగంలో సుమారు 50 కార్లు, వందల పైబడి మోటార్ సైకిల్ పార్కింగ్ చేసుకునే విధంగా ప్లాన్ చేస్తున్నామన్నారు. తైలాభిషేకం కాంప్లెక్స్, అన్నదానం, రూమ్స్, క్లాక్ రూమ్స్, తలనీలాలు సమర్పించే యాత్రికులకు రూమ్, చెప్పుల స్టాండ్ నిర్మించే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు. 30 సంవత్సరాల వరకు భక్తుల వరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఆలోచనతో చర్యలు చేపడుతున్నామన్నారు. ఆలయానికి సంబంధించిన ఎలక్ట్రికల్ వర్క్ పూర్తిగా రివైండింగ్ చేస్తున్నామన్నారు. దీని కోసం ఇప్పటికే రూ.8 లక్షలకు టెండర్ పిలిచామన్నారు. షాక్ ప్రూఫ్ వైరింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పూజ చేసినప్పుడు తీసుకోవాల్సిన నియమాలను అనుసరించి వంటకాలు తయారు చేస్తున్నామన్నారు. ఈ మేరకు భక్తులకు అన్నదానం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధిపై స్థానిక ఎంఎల్‌ఎ సానుకూలంగా స్పందించారన్నారు. శనీశ్వర స్వామి ఆలయాన్ని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా దర్శించుకోవచ్చన్నారు. శని పర్వదినాల్లో మాత్రమే వారి నక్షత్ర బలమును బట్టి కొంత మంది పూజలు చేసుకుంటారని తెలిపారు. గ్రామస్తులు నిత్యం స్వామివారిని దర్శించుకుంటారన్నారు. ఇతర ఆలయాలకు వెళ్లి ఎలా దర్శనం చేసుకుంటారో అదేవిధంగా ఈ పుణ్యక్షేత్రానికి విచ్చేసి దర్శనం చేసుకోవచ్చన్నారు.

మండల అభివృద్ధికి అన్ని విధాలా కృషి

మండల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తూ ప్రగతి పదంలో నడిచేందుకు సహకరిస్తున్నాం. ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారికి అన్ని సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను చేపడుతున్నాం. నేను పదవి చేపట్టిన నాలుగేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఇందులో భాగంగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టాము. రవాణాను సుగమం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మండలంలో ముఖ్యమైన సమస్యలను గుర్తించి ప్రాధన్యత క్రమంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం. స్థానిక శాసనసభ్యులు అండదండలతో మండలం ప్రగతి ప్రధాన దూసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాం.

- తోరాటి లక్ష్మణరావు,
ఎంపిపి, ఆలమూరు మండలం.

వీధి కుక్కలకు వ్యాక్సినేషన్‌కు చర్యలు

వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ వేసేందుకు చర్యలు చేపడుతున్నాం. ఇటీవల మండలంలోని పెదపళ్ల పరిధిలో ఉన్న పశువుల మకాంలో వీధి కుక్కలు గేదె దూడలపై దాడి చేసిన ఘటనపై పశుసంవర్ధక శాఖ అధికారుల బందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. అలాగే పశువైద్యులు భాను ప్రసాదరావు, వినోద్ కుమార్ దూడలను పరిశీలించి తగిన వైద్య సాయం అందించారు. పశు సంవర్ధక శాఖ ఈ అంశంపై ప్రత్యేక చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేసింది. త్వరలో వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం తప్పక నిర్వహిస్తాం. ఆలమూరు వెటర్నరీ డివిజన్ పరిధిలో ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలు ఉన్నాయి. ప్రభుత్వం ఆధ్వర్యంలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించేలా అమలాపురంలో తొందరలోనే ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి రానుంది.

- డాక్టర్ ఎల్.అనిత, వెటర్నరీ ఎడి, ఆలమూరు



స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి చర్యలు

ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్య పర్యవేక్షణలో మహిళల స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో స్త్రీ శక్తి భవనంలో సంఘాలతో సమీక్షలు నిర్వహిస్తున్నాం. ఎక్కడైనా ఏదైనా సంఘం నిర్వీర్యానికి దారి తీస్తే వారిని సమన్వయం పరచి బలోపేతానికి కృషి చేస్తున్నాం. సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, యానిమేటర్లను(విఒఎలు) అప్రమత్తం చేస్తూ సజావుగా నడిపిస్తున్నాం. నూతన స్వయం సంఘాల రిజిస్ట్రేషన్ జరిగేలా అందరి సహాయ సహకారాలు తీసుకుంటున్నాం.

- వి.ఎన్.సత్తిబాబు, ఎపిఎం, ఆలమూరు

అన్నదాతలకు అండగా సొసైటీలు

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పేరిట ఏర్పడిన సొసైటీలు రైతులకు అండగా పని చేస్తున్నాయి. వాటి పురోభివృద్ధికి ప్రభుత్వం అండతో రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక సొసైటీ ప్రగతి సాధించిందంటే పనిచేసే సిబ్బంది, రైతుల లావాదేవీలు, ఛైర్మన్ నిబద్ధతే కారణం. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆకాంక్ష మేరకు నిత్యం అభివృద్ధికి కషి చేస్తున్నాం. మండలంలోని పిఎసిఎస్‌లు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయంటే అక్కడ పనిచేసే యంత్రాంగం సహకారం కూడా చాలా ముఖ్యం. అదే విధంగా రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తాం.

- మేకా రామన్న,
పిఎసిఎస్ ఛైర్మన్, పెనికేరు

పిఎసిఎస్‌ల స్థిరత్వంతోనే రైతు పురోభివృద్ధి

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల స్థిరత్వంతోనే రైతుల పురోభివృద్ధి సాధ్యమవుతుంది. అందుకే వాటి పటిష్టతకు కృషి చేస్తూ ప్రభుత్వం అండతో రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక సంస్థ ప్రగతి పథకంలో నడుస్తుందంటే అక్కడ పనిచేసే సిబ్బంది, నిరంతర రైతుల లావాదేవీలు, ఛైర్మన్ నిబద్ధత అవసరం. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు ఆకాంక్ష మేరకు నిత్యం సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. అలాగే మండల పరిధిలో ఉన్న సొసైటీల అభివృద్ధికి ఉన్నతధికారుల పర్యవేక్షణతో అన్ని విధాల సహకరించాలి. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఈ పిసిఎస్‌లు రైతులకు మరింత సహకారం అందించి సొసైటీని అభివృద్ధి చేస్తాం.

- నల్లా వెంకటేశ్వరరావు,
పిఎసిఎస్ ఛైర్మన్, చింతలూరు

పారదర్శకంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ

స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నాం. భూములు కొనుగోలు అమ్మకాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు పూర్తి వివరాలతో లావాదేవీలు జరుపుకోవాలి. మధ్యవర్తులను ఎవరిని నమ్మొద్దు. నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లావాదేవీల కోసం సంప్రదింపులు చేసుకోవాలి. మీ వివరాలు చూపించిన తరువాత మాత్రమే లావాదేవీల చలనాలు అధికారుల సూచన మేరకు చెల్లించు కోవాలి. బ్యాంకులో నేరుగా లేదా సిఎఫ్ఎంఎస్ ద్వారా కానీ ఆన్‌లైన్ చెల్లింపులు చేసుకోవచ్చు. ఇతరుల ప్రమేయంతో నగదు చెల్లింపులు జరిపి మోసపోవొద్దు. కార్యాలయంలో సౌకర్యాలు లేక గతంలో లావాదేవీలు చేసుకునేవారు ఇబ్బందులు పడే వారు. ఇప్పుడు కార్యాలయాన్ని ఆధునికీకరించాము. అంతా అనుకూలంగా ఉంది. పాత రికార్డులు ఆన్లైన్‌లో స్కాన్ చేసి ఉంచాము. రాబోయే తరాల వారికి ఈ రికార్డు అంతా అందుబాటులో ఉంటుంది.

- కెవి.సరోజినీకుమారి, సబ్ రిజిస్ట్రార్, ఆలమూరు

అందరి సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

ఒక మండలం అభివృద్ధి పథంలో నడవాలంటే దాని పరిధిలో ఉండే అన్ని గ్రామాలు సుభిక్షంగా ఉండాలి. ఆ పల్లెకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ఇది సాధ్యమవుతుంది. ఇది నిరంతర ప్రక్రియ. ఒక రోజుతో పోయేది కాదు. అందుకే అధికార యంత్రాంగం తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రతినిధులకు పూర్తి సహకారం అందించాలి. అలాగే ప్రజా ప్రతినిధులు దూరదృష్టితో మెలుగుతూ వారి పరిధిలో గ్రామాభివృద్ధి దిశగా అడుగులు వేయాలి. మండల అధికారులుగా మా సహాయ సహకారాలు, నిత్య పర్యవేక్షణలు ఎప్పుడూ ఉంటాయి. ప్రజా సమస్యల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం వర్షాకాలం కనుక సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక నివారణ చర్యలు తప్పక పాటించాలి.

-ఎ.రాజు, ఎంపిడిఒ, ఆలమూరు మండలం

రైతులకు అండగా జొన్నాడ సొసైటీ

జొన్నాడలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎప్పుడూ రైతులకు అండగానే నిలుస్తుంది. ప్రభుత్వం సిబ్బంది సహకారంతో సొసైటీ పురోభివృద్ధికి కృషి చేస్తున్నాం. నిరంతర సేవలతో రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక సొసైటీ ప్రగతి సాధించిందంటే పనిచేసే సిబ్బంది, చైర్మన్ నిబద్ధత అవసరం. కూటమి ప్రభుత్వ హయాంలో కొత్తపేట ఎంఎల్ఏ బండారు సత్యానందరావు ఆకాంక్ష మేరకు సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. మండలంలోని పిఎసిఎస్‌లు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయంటే అక్కడ పనిచేసే యంత్రాంగం సేవలే నిదర్శనం. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తాం.

- మేడపాటి రామారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్, జొన్నాడ, ఆలమూరు మండలం

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
గ్రామీణ నీటిపారుదల శాఖ
ఆర్.డబ్ల్యు.ఎస్. సెక్షన్
మండపేట, కపిలేశ్వరపురం మండలం
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో 45వ వార్షికోత్సవంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తికి, సిబ్బందికి శుభాకాంక్షలు...
Save Water Save Life
ఎస్.వీరభద్రరాజు
ఆర్.డబ్ల్యు.ఎస్. జె.ఇ.,
మరియు సిబ్బంది

9989384089
9494244089
శ్రీ వెంకట
సందీప్ "ఐ" క్లినిక్
బండారు పెద వెర్రియ్య (చిట్టిబాబు)
ప్రాథమిక కంటి ఆసుపత్రి
కంప్యూటర్ పరికరాలపై కంటి పరీక్ష చేసి కళ్లజోడు వేయబడును. కంటి శుక్లాలు ఉన్నవారికి పరీక్ష చేసి అవసరమైన వారికి శుక్లాల ఆపరేషన్ చేయించబడును. కంటి పొర ఉన్న వారికి చెకప్ చేసి అవసరము అయిన వారికి ఆపరేషన్ చేయించబడును. గ్లకోమా ఉన్నవారికి అత్యుత్తమమైన పరికరాలపై పరీక్ష చేయబడును. కర్నియా సంబంధిత బాధ ఉన్నవారికి చెకప్ చేయబడును. తలనొప్పి ఉన్నవారికి పరీక్ష చేసి కళ్ళ అద్దాలు ఇవ్వబడును. కంటికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు చేయబడును.
ఆర్.యస్. కాంప్లెక్స్, విక్టరి బజార్ ప్రక్కన, కొత్తపేట

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బాధ్యతలు నిర్వర్తించు - హక్కులకై పోరాడు
S.T.U
కారుపల్లి కళ్యాణ్‌బాబు
STU మండల శాఖ అధ్యక్షులు
కొమ్ముల వీరరాఘవరావు
STU మండల శాఖ ప్రధాన కార్యదర్శి
మామిడికుదురు మండల శాఖ
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సయ్యద్ రజి
ఆర్థిక కార్యదర్శి
ఉండ్రు శ్రీరమణ
అభయ్ కన్వీనర్
మట్టా నాగరాజు
రాష్ట్ర ఉద్యమ శిక్షణ తరగతుల కన్వీనర్
బత్తుల రమేష్‌బాబు
జిల్లా ఉపాధ్యక్షులు
వలవల రాజా
జిల్లా ఉపాధ్యక్షులు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ది లొల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
లొల్ల, ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
అడ్డగర్ల వరప్రసాద్
పర్సన్
కడలి సుబ్బారావు
పర్సన్
మేడిద సత్తిబాబు
చైర్‌పర్సన్
సాధనాల రామకృష్ణ, సి.ఇ.ఒ.,

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
యు.టి.ఎఫ్. ఆలమూరు మండల శాఖ
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
UTF
దాసరి నాగేశ్వరరావు
గౌరవ అధ్యక్షులు
అద్దరి శ్రీనివాసరావు
అధ్యక్షులు
బి.లోకేష్
ప్రధాన కార్యదర్శి
గుత్తుల పుత్రకుమార్
సహాధ్యక్షులు
బి.ప్రపూర్ణ భారతి
మహిళా ప్రధాన కార్యదర్శి
బి.ఎన్.మూర్తి
కోశాధికారి
వై.వి.వి.రమణ
రాష్ట్ర నాయకులు
పి.వి.వి.జి.ఎస్.ఎన్.మూర్తి
జిల్లా ఆడిటర్

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

"ప్రజాశక్తి"కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
కొత్తపేట
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' వహిస్తూ... ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న 'ప్రజాశక్తి'కి, సిబ్బందికి, విలేకరులకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కె.రాంబాబు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డి.చిట్టిరాజు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కొత్తపేట
ఎస్.రామకృష్ణ
అసిస్టెంట్ ఇంజనీర్, కొత్తపేట
APEPDCL
మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
నీటిపారుదల శాఖ కార్యాలయము
రామచంద్రపురం
ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని అందిస్తూ... విలువలను కాపాడుతూ... ప్రజా సమస్యలే ధ్యేయంగా ముందుకు నడుస్తున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు, ఆదరిస్తున్న ప్రజలకు హృదయపూర్వక 45వ వార్షికోత్సవ మా శుభాకాంక్షలు...
వెలగ రామకృష్ణ
ఇరిగేషన్ ఇ.ఇ.,
మరియు సిబ్బంది
వి.సుజాత
ఎ.ఇ.
ద్రాక్షారామ సెక్షన్
ప్రవీణ్
ఎ.ఇ.
రామచంద్రపురం సెక్షన్
సుందర్ సింగ్
ఎ.ఇ.
కోటిపల్లి సెక్షన్

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
పెనికేరు శ్రీ గొడవర్తి వెంకట్రావు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్, నెం. బి4820
ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
వాసంశెట్టి వెంకటరమణ
పర్సన్
సలాది గోవిందరాజు
పర్సన్
మేకా రామన్న
చైర్‌పర్సన్
కె.రామకృష్ణ, సి.ఇ.ఒ.,
మరియు సొసైటీ సిబ్బంది

శ్రీ కేశవ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం
వాకతిప్ప, కపిలేశ్వరపురం మండలం
"స్వామి వారి ఏకశిలా విగ్రహం... పంచకేశవులలో ఒకటి... శ్రీ స్వామి వారి విగ్రహంలో దశావతారములు ఇమిడి ఉన్నాయి"
ఎం.రాంబాబు రెడ్డి
కార్యనిర్వహణాధికారి
అర్చక బృందం మరియు ఆలయ సిబ్బంది

వెయ్యేళ్ల చరిత భీమేశ్వరాలయం సొంతం

ప్రజాశక్తి - రామచంద్రపురం

త్రిలింగ క్షేత్రాలు, పంచారామ క్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న చారిత్రక పుణ్యక్షేత్రం ద్రాక్షారామం భీమేశ్వరాలయం. ఈ ఆలయాన్ని తూర్పు చాళుక్యులు కాలంలో క్రీస్తు శకం 892 - 922 మధ్యకాలంలో చాళుక్య భీముడు అనే రాజు నిర్మించాడు. పదో శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయం పూర్తిగా రాతి కట్టడం. ఇక్కడ నాలుగు వైపులా ప్రధాన గోపురాలు, రెండంతస్తుల ప్రాకారం ద్రవిడ శిల్పకళారీతిలో మనకు కనిపిస్తుంది. నాలుగు ప్రవేశ ద్వారాలు కలిగి ఎత్తైన గోపురాలను శిల్పకళా సంపదలతో నిర్మించారు. ఇక్కడ భీమేశ్వరాలయంతో పాటు కాలభైరవ స్వామి ఆలయ, సోమవారం మండపం, విమాన గోపురం, చుట్టూ భారీ ఎత్తున ప్రాకారపు గోడ ఆలయ నిర్మాణ విశిష్టతలను తెలియజేస్తాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన శివలింగం 12 అడుగుల స్పటిక లింగంగా పూజలు అందుకుంటుంది. ఇక్కడ గల అమ్మవారి ఆలయాన్ని 12వ శక్తి పీఠంగా పిలుస్తారు భారతదేశంలో గల 18 శక్తి పీఠాల్లో భీమేశ్వరాలయంలో గల మాణిక్యాంబ అమ్మవారి ఆలయం 12వ శక్తి పీఠంగా పేరొందింది. దక్షిణ కాశీగా పిలువబడే ఈ ఆలయంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి, విదేశాల నుంచి సైతం భక్తులు వస్తుంటారు. అలనాటి శిల్ప సంపదకు ఆధ్యాత్మిక ప్రశాంతతకు ప్రతిరూపంగా ద్రాక్షారామ భీమేశ్వరాలయం నేటికీ చెక్కుచెదరని చారిత్రక కట్టడంగా నిలిచి ఉంది. కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఆలయాన్ని సంరక్షిస్తున్నారు.

చెక్కుచెదరని కట్టడం

రామచంద్రపురం కోట

ప్రజాశక్తి - రామచంద్రపురం

17వ శతాబ్దం నాటి రాచరిక వ్యవస్థకు ప్రతిరూపంగా నేటికీ నిలిచి ఉన్న కట్టడం రామచంద్రపురం పట్టణంలో రాజు గారి కోట. కోటిపల్లి చెంతగల కోట గ్రామంలో నివసించే కాకర్లపూడి రాజవంశీయులు దీన్ని నిర్మించారు. సుమారు 200 ఏళ్ల చరిత్ర గల రాజు గారి కోట నేటికీ చారిత్రక చిహ్నంగా మిగిలి ఉంది.